




# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

teenmaardesk@gmail.com

for e-paper scan now

ములుగు | సంపుటి : 02 | సంచిక : 307 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | బుధవారం | 21 ఫిబ్రవరి 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.




## గద్దెపైకి సారలమ్మ

### సారలమ్మ రాకతో మొదలుకానున్న జాతర ప్రధాన ఘట్టం

అధిక సంఖ్యలో జాతర చేసుకుంటున్న భక్త జనం

భక్తుల సౌకర్యాలపై అధికారుల దృష్టి

తెలంగాణ కుంభమేళగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న విషయం విధితమే. ఆసియా ఖండంలోనే అతిపెద్దదైన ఈ మేడారం గిరిజన జాతర రెండేళ్లకోసారి జరుగుతుంది. ఇక్కడ ప్రకృతే దేవతలైన సమ్మక్క, సారలమ్మపై భక్తులకు ఎంతో విశ్వాసం.

2 లో..

## తీవ్ర జ్వరంతోనే మంత్రిత్వ శాఖ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న కొండా సురేఖ

మేడారం జాతరకు సంబంధించిన విషయాలలో అధికారులకు ఆదేశాలు



2 లో..

## అన్నారం బ్యారేజీలను పరిశీలించిన ఎన్‌డీఎస్‌ఏ అధికారులు

మరమ్మత్తులు చేయాలా వద్దా అనే అంశంపై నిర్ణయం తీసుకోనున్న కాంగ్రెస్ సర్కార్



2 లో..




## రాజ్యసభ సభ్యులు రాష్ట్రం నుండి ముగ్గురు ఏకగ్రీవం

కాంగ్రెస్ పార్టీ రెండు,

బీఆర్ఎస్ కి ఒక్క స్థానాలు కైవసం

వివరాలు ప్రకటించిన రిటర్నింగ్ అధికారి

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రం నుండి ముగ్గురు రాజ్యసభ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ విషయాన్ని మంగళవారం రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ రెండు, బీఆర్ఎస్ ఒక్క స్థానాన్ని కైవసం చేసుకుంది. తెలంగాణ రాష్ట్రంలో మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ కానున్నాయి. దీంతో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది ఈసీ. బడుగుల లింగయ్య యాదవ్, వద్దిరాజు

మిగతా 2 లో

## బీజేపీ విజయ సంకల్ప యాత్రలు షురూ

### పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా బీజేపీ విజయ సంకల్ప యాత్రలకు శ్రీకారం

### నాలుగు చోట్ల ప్రారంభమైన విజయ సంకల్ప యాత్రలు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికలే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్రంలో విజయ సంకల్ప యాత్రలకు శ్రీకారం చుట్టింది. మంగళవారం నుండి రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు చోట్ల నుండి విజయ సంకల్ప యాత్రలు ప్రారంభం అయ్యాయి. మరో రెండు మూడు రోజుల్లో మరో యాత్ర కూడ ప్రారంభించనుంది బీజేపీ. తెలంగాణ రాష్ట్రంలోని 17 పార్లమెంట్ స్థానాల్లో మెజారిటీ స్థానాలను కైవసం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో బీజేపీ ఈ యాత్రలను బీజేపీ చేపట్టింది.గత ఏడాది

మిగతా 2 లో



## మార్చి 31 వరకు ఉల్లి ఎగుమతులపై నిషేధం

ప్రపంచ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం నిర్ణయం



2 లో..



## జిల్లాలో 4రోజులపాటు సెలవులు ప్రకటించిన జిల్లా కలెక్టర్

ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలకు, కార్యాలయాలకు వర్తింపు

.. వివరాలు 2లో

## మేడారం సందర్భం సాధారణ ప్రయాణికులకు ఇబ్బందులు

స్పందించిన ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్

సాధారణ ప్రయాణికులకు సహకరించాలని సజ్జనార్ విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లాలో జరగనున్న మేడారం మహాజాతరకు తెలంగాణ ఆర్టీసీ స్పెషల్ బస్సులను నడుపుతున్న సంగతి తెలిసిందే. దాదాపు ఆ జాతర కోసం వివిధ ప్రాంతాల నుంచి 6 వేల స్పెషల్ బస్సులను ఆర్టీసీ నడుపుతోంది. దీనివల్ల సాధారణ రూట్లలో సర్వీసులు తగ్గిపోయాయి. దీనివల్ల మామూలు ప్రయాణికులు ఇబ్బంది

మిగతా 2 లో

## ఈ నెల 21న టీఎస్ విడుదలకానున్న ఎప్‌సెట్-2024 నోటిఫికేషన్

ఈ మేరకు ప్రకటించిన జేఎన్టీయూ హైదరాబాద్




.. వివరాలు 2లో

## కొత్త గ్రూప్-1 నోటిఫికేషన్ ముసుగులో కోచింగ్ కేంద్రాల మాఫియా

తీవ్ర ఆరోపణలు చేసిన బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్



2 లో..

# నేడు గద్దెపైకి సారలమ్మ

తాడ్వాయి, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ కుంభమేళగా పేరుగాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర ఈనెల 21 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించనున్న విషయం విధితమే. ఆసియా ఖండంలోనే అతిపెద్దదైన ఈ మేడారం గిరిజన జాతర రెండేళ్లకోసారి జరుగుతుంది. ఇక్కడ ప్రకృతే దేవతలైన సమ్మక్క, సారలమ్మపై భక్తులకు ఎంతో విశ్వాసం. బుధవారం నుంచి నాలుగు రోజులపాటు జరుగనున్న ఈ జాతరకు ఇప్పటికే లక్షలాదిమంది భక్తులు మేడారం చేరుకొని అమ్మవార్లను దర్శించుకున్నారు. మంత్రి సీతక్క రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో జరుగుతున్న మేడారం జాతరకు సంబంధించి ఏర్పాట్లను అనునిత్యం పర్యవేక్షిస్తూ, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా తీసుకుంటున్నారు. తెలంగాణకే తలమానికమైన ఈ జాతరను విజయవంతం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మేడారం జాతరలో పర్యవేక్షణ కోసం ఐఏఎస్, ఐపీఎస్ స్థాయి అధికారులను నియమించినట్లు ప్రభుత్వం పేర్కొంది. బుధవారం సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజును గద్దెకు తీసుకురానున్నారు. ఉత్సవ మూర్తులంతా గద్దెలపై కొలువై మూడో రోజు భక్తులకు దర్శనం ఇస్తారు. గురువారం సమ్మక్క దేవతను గద్దెకు తీసుకువస్తారు. శుక్రవారం భక్తులు మొక్కులు తీర్చుకుంటారు. ఈనెల 24న దేవతల వనప్రవేశం ఉ ండగా 28వ తేదీ జాతర పూజలు ముగింపు కార్యక్రమాలు ఉంటాయి. జాతరలో చివరి రోజున దేవతలను మళ్లీ వనంలోకి పంపిస్తారు. దేవతలు వనప్రవేశం చేయడంతో మేడారం మహాజాతర పరిపూర్ణం అవుతుంది.



## జిల్లాలో 4రోజులపాటు సెలవులు ప్రకటించిన జిల్లా కలెక్టర్

ములుగు, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): ములుగు జిల్లా కలెక్టర్ త్రిపాఠి మంగళవారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రైవేట్, ప్రభుత్వ విద్యాసంస్థలకు, కార్యాలయాలకు నాలుగు రోజుల పాటు సెలవులు ప్రకటించారు. తెలంగాణ కుంభమేళాగా పిలుచుకునే మేడారం జాతర బుధవారం నుంచి ప్రారంభం కానుంది. అడవి దేవతలు సమ్మక-సారలమ్మలను దర్శించుకోవాడానికి దాదాపు రెండు కోట్ల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. జాతర సందర్భంగా ములుగు జిల్లా వ్యాప్తంగా ఈ నెల 21, 22, 23, 24 తేదీల్లో అన్ని ప్రైవేట్, ప్రభుత్వ స్కూల్స్‌కి, కాలేజీలకి, మిగత అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు జిల్లా కలెక్టర్ త్రిపాఠి సెలవులు ప్రకటించారు.

## రాజ్యసభ సభ్యులు రాష్ట్రం నుండి ముగ్గురు ఏకగ్రీవం








### మొదటి పేజీ తరువాయి

రవిచంద్ర, జోగినపల్లి సంతోష్ కుమార్ లు రిటైర్ కానున్నారు. దీంతో రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. మొత్తం ఐదు నామినేషన్లు దాఖలయ్యాయి. రెండు నామినేషన్లను సాంకేతిక కారణాలతో తిరస్కరించారు. బీఆర్ఎస్ తరపున వద్దిరాజు రవిచంద్ర, కాంగ్రెస్ తరపున రేణుకా చౌదరి , అనిల్ కుమార్ యాదవ్ లు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల పరిశీలన పూర్తైంది. ఇవాళ నామినేషన్ల ఉపసంహరణకు గడువు. ఈ గడువు కూడ పూర్తైంది. దరిమిలా ఈ ముగ్గురు అభ్యర్థులు విజయం సాధించినట్టుగా రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ఉన్నబలం ఆధారంగా ఈ మూడు స్థానాలు దక్కాయి. ఇటీవలనే రెండు ఎమ్మెల్సీ స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. వేర్వేరుగా ఈ రెండు స్థానాలకు నోటిఫికేషన్ ను ఎన్నికల సంఘం విడుదల చేసింది. దీంతో ఈ రెండు స్థానాలు కాంగ్రెస్ కు దక్కాయి. మరో వైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడ మూడు రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. వైఎస్ఆర్‌సీపీ ఈ మూడు స్థానాల్లో విజయం సాధించింది. గొల్ల బాబురావు, వై.వీ . సుబ్బారెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డిలు రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు తెలుగు దేశం పార్టీ దూరంగా ఉంది.

## మేడారం సందర్భం సాధారణ ప్రయాణికులకు ఇబ్బందులు

### మొదటి పేజీ తరువాయి

పడుతున్నారు. ఈ క్రమంలోనే ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ స్పందించారు. ఆర్టీసీ సిబ్బందికి పెద్ద మనుసుతో సహకరించాలని సాధారణ ప్రయాణికులకు సజ్జనార్ విజ్ఞప్తి చేశారు. జాతర పూర్తయ్యేవరకు సాధారణ ప్రజలు తగు ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు. తెలంగాణకే తలమానికమైన ఈ జాతరను విజయవంతం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ కుంభమేళాగా ప్రాచుర్యం పొందిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరకు తరలివచ్చే భక్తజన సౌకర్యార్థం 6 వేల ప్రత్యేక బస్సులను నడుపుతోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి బస్సులు ఇప్పటికే మేడారానికి వెళ్లాయి. ముఖ్యంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో 51 క్యాంపులను ఏర్పాటు చేసి.. అక్కడి నుంచి ఈ ప్రత్యేక బస్సులను మేడారానికి నడుపుతున్నాం. రెండేళ్లకో సారి జరిగే ఈ మహాజాతరలో భక్తుల రద్దీకి అనుగుణంగానే ఈ 6 వేల ప్రత్యేక బస్సులను %ుూౌజ% నడపుతోంది. జాతరకు మహాలక్ష్మి పథకం అమలు నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు భక్తులకు అసౌకర్యం కలగకుండా యాజమాన్యం అన్ని చర్యలు తీసుకుంటోంది. భక్తులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఇంత పెద్దమొత్తంలో బస్సులను మేడారం జాతరకు తిప్పుతున్నదున రెగ్యూలర్ సర్వీసులను తగ్గించడం జరిగింది. దీంతో సాధారణ ప్రయాణికులకు కొంత అసౌకర్యం కలిగే అవకాశం ఉంది. కావున జాతర సమయంలో భక్తులకు, ఆర్టీసీ సిబ్బందికి పెద్ద మనుసుతో సహకరించాలని సాధారణ ప్రయాణికులకు విజ్ఞప్తి చేస్తున్నాను. జాతర పూర్తయ్యేవరకు తగు ఏర్పాట్లు చేసుకోవాలని వారిని కోరుతున్నాను. తెలంగాణకే తలమానికమైన ఈ జాతరను విజయవంతం చేయడానికి ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.



VC Sajjanar - MD TSRTC
@tsrtcmdoffice · Follow

సాధారణ ప్రయాణికులకు విజ్ఞప్తి!!

తెలంగాణ కుంభమేళాగా ప్రాచుర్యం పొందిన మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతరకు తరలివచ్చే భక్తజన సౌకర్యార్థం 6 వేల ప్రత్యేక బస్సులను #TSRTC నడుపుతోంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి బస్సులు ఇప్పటికే మేడారానికి వెళ్లాయి. ముఖ్యంగా భక్తుల రద్దీ··· Show more

9:36 AM · Feb 20, 2024

## ఈ నెల 21న టీఎస్ విడుదలకానున్న ఎప్‌సెట్-2024 నోటిఫికేషన్

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): ఈ నెల 21న టీఎస్ ఎప్‌సెట్-2024 నోటిఫికేషన్‌ను విడుదల చేయనున్నట్లు జేఎన్టీయూ హైదరాబాద్ ప్రకటించింది. ఇంజినీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాల కోసం టీఎస్ ఎప్‌సెట్‌ను జేఎన్టీయూ నిర్వహిస్తోంది. బుధవారం నోటిఫికేషన్‌ను విడుదల చేసి, 26వ తేదీ నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6వ తేదీ వరకు దరఖాస్తులను సమర్పించేందుకు అవకాశం కల్పించారు. రిజిస్ట్రేషన్ సమయంలోనే ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు తమ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఏప్రిల్ 8 నుంచి 12వ తేదీ మధ్యలో విద్యార్థులు తమ దరఖాస్తులను ఎడిట్ చేసుకోవచ్చు. రూ. 250 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 9వ తేదీ వరకు, రూ. 500 ఆలస్యం రుసుంతో ఏప్రిల్ 14వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. రూ. 2500 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 19 వరకు, రూ. 5000 ఆలస్య రుసుంతో మే 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. మే 1వ తేదీ నుంచి దరఖాస్తుదారులు తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. మే 9, 10వ తేదీల్లో ఇంజినీరింగ్ కోర్సులకు, మే 11, 12 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మసీ కోర్సులకు ప్రవేశ పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ ప్రవేశ పరీక్షలు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ఫస్టియర్, సెకండియ-ర్‌కు సంబంధించిన 100 శాతం సిలబస్‌తో టీఎస్ ఎప్‌సెట్‌ను కండక్ట్ చేయనున్నారు. ప్రవేశ పరీక్ష ఇంగ్లీష్ తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ఉండనుంది. తెలుగు లేదా ఉర్దూ వెర్షన్‌లోని ప్రశ్నల్లో తేడాలుంటే ఇంగ్లిష్ వెర్షన్‌నే ఫైనల్‌గా తీసుకుంటారు. ఇతర వివరాల కోసం 7416923578, 7416908215 హెల్ప్ లైన్ నంబర్లకు కాల్ చేయొచ్చు.

# బీజేపీ విజయ సంకల్ప యాత్రలు షురూ

### మొదటి పేజీ తరువాయి

నవంబర్ మాసంలో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎనిమిది అసెంబ్లీ స్థానాల్లో విజయం సాధించింది. 2018 ఎన్నికల్లో బీజేపీకి ఒకే ఒక్క అసెంబ్లీ స్థానం దక్కింది. అయితే ఆ తర్వాత జరిగిన ఉప ఎన్నికల్లో మరో రెండు స్థానాల్లో ఆ పార్టీ విజయం సాధించింది. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నాలుగు పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించింది. 2018 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే 2023 ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ బలం పెరిగింది. దీంతో తెలంగాణలో రెండంకెల పార్లమెంట్ స్థానాలను కైవసం చేసుకోవాలని బీజేపీ వ్యూహాలు రచిస్తుంది. రాష్ట్రంలోని అన్ని పార్లమెంట్ నియోజకవర్గ కేంద్రాలను కవర్ చేసేలా విజయ సంకల్ప యాత్రల రూట్ మ్యాప్ లు తయారు చేశారు.విజయ సంకల్ప యాత్రలో రోడ్ షోలు ఎక్కువగా ఉంటాయి. పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై ప్రజల స్పందనను తెలుసుకుంటారు. మరో



వైపు ఇతర పార్టీల్లోని అసంతృప్తులను కూడ తమ పార్టీలో చేర్చుకోనున్నారు. గతంలో విజయం సాధించిన నాలుగు పార్లమెంట్ స్థానాలతో పాటు ఇతర పార్లమెంట్ స్థానాలను కూడ దక్కించుకోవాలని లక్ష్యంతో కమలదళం పావులు కదుపుతుంది. ఈ ఐదు యాత్రల్లో బీజేపీకి చెందిన కీలక నేతలు పాల్గొంటారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఐదు యాత్రలు 5,500 కి.మీ. దూరం పర్యటించనున్నాయి. రాష్ట్రంలోని వందకు పైగా అసెంబ్లీ నియోజకవర్గాల గుండా ఈ యాత్రలు సాగుతాయి. ఈ యాత్రల ముగింపును పురస్కరించుకొని నిర్వహించే సభలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పాల్గొనేలా బీజేపీ నేతలు ప్లాన్ చేస్తున్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుంది. గత ఏడాది నవంబర్ మాసంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జనసేనతో బీజేపీ పొత్తు పెట్టుకుంది. కానీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తామని ప్రకటించింది.

## తీవ్ర జ్వరంతోనే మంత్రిత్వ శాఖ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్న కొండా సురేఖ



హైదరాబాద్, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. డెంగ్యూ బారినపడ్డ ఆమె గత వారం రోజులుగా ఇంటికే పరిమితం అయ్యారు. తనకు తీవ్ర జ్వరం రావడంతో వైద్యులను సంప్రదించానని వైద్య పరీక్షలు నిర్వహించి డెంగ్యూగా నిర్ధారించారని స్వయంగా కొండా సురేఖ వెల్లడించారు. అందువల్లే బడ్జెట్ సమావేశాల చివర్లో అసెంబ్లీకి హాజరుకాలేకపోయానని ఆమె తెలిపారు. నీరసంగా వున్నా కాస్త ఓపిక తెచ్చుకుని తన ఆరోగ్య పరిస్థితి గురించి స్వయంగా వివరించారు సురేఖ. మంచంపై పడుకునే సెల్ఫీ వీడియో తీసుకుని విడుదల చేసారు. ప్రస్తుతం హైదరాబాద్ లోని తన నివాసంలోనే విశ్రాంతి తీసుకుంటున్నానని ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు వైద్యులు పర్యవేక్షిస్తున్నారని దేవాదాయ మంత్రి తెలిపారు. తన పరిస్థితిని ప్రజలు, కాంగ్రెస్ నాయకులు అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నాను, త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో బయటకు వస్తానని కొండా సురేఖ తెలిపారు. తీవ్ర జ్వరంతో బాధపడుతూనే తన మంత్రిత్వ శాఖ వ్యవహారాలను కూడా సురేఖ పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యంగా మేడారం సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై ఆమె ప్రత్యేక దృష్టి పెట్టారు. జాతరకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ దేవాదాయ అధికారులకు తగు సలహాలు సూచనలు ఇస్తున్నారు. మేడారం జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి సురేఖ ఆదికారులను ఆదేశించారు. ఆ సమ్మక్క సారలమ్మల దయ తమ నాయకురాలిపై వుండాలని... వనదేవతలే మంచి ఆరోగ్యాన్ని ఆమెకు ప్రసాదించాలని కాంగ్రెస్ నాయకులు కోరుకుంటున్నారు.

## అన్నారం బ్యారేజీలను పరిశీలించిన ఎన్‌డీఎస్‌ఏ అధికారులు

హైదరాబాద్, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నేతృత్వంలోని నిపుణుల బృందం మంగళవారం రాష్ట్రానికి చేరుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం (సరస్వతీ) బ్యారేజీలను ఎన్‌డీఎస్‌ఏ అధికారులు పరిశీలించారు. ముందుగా అన్నారం బ్యారేజీలోని 39వ పియర్ వద్ద ఏర్పడిన సీపేజీ పరిశీలించారు. అనంతరం మేడిగడ్డ బ్యారేజ్ బ్లాక్ 7లో కుంగిన ప్రాంతాన్ని వీక్షించారు. నది గర్భంలో బ్యారేజీ కిందకు వెళ్లి ఇరువైపు ఏర్పడిన పగుళ్లను పరిశీలించారు. కాగా బ్యారేజీలో వాటర్ లీకేజీ విషయాన్ని ఇంజనీర్లు నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ దృష్టికి తీసుకెళ్లగా మూడు బ్యారేజిల్లో నీళ్ల స్టోరేజి అంశాన్ని ఎన్‌డీఎస్‌ఏకు ప్రభుత్వం అప్పగించింది. ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చే నివేదికతోనే మరమ్మత్తులు చేయాలా వద్దా అనే అంశంపై కాంగ్రెస్ సర్కార్ నిర్ణయం తీసుకోనుంది. మరమత్తుల కోసం అన్నారం బ్యారేజీలో ఇప్పటికే స్టోరేజ్ వాటర్ రిలీజ్ చేయాలని ఎన్‌డీఎస్‌ఏ సూచించిన క్రమంలో రాత్రికి రాత్రే గేట్లు తెరిచి నీటిని పూర్తిగా విడుదల చేశారు అధికారులు. బ్యారేజీలో నిలువ ఉన్న మొత్తం 2.5 టీఎంసీల నీటిని కిందికి వదిలారు. ఇక అన్నారం నీళ్లు వదలడంతో మేడిగడ్డ దగ్గర పనులు ఆగిపోయాయి. కాగా ఈ బ్యారేజీలోపలుమార్లు సీపేజ్‌లు ఏర్పడగా ఆఫ్కాన్స్ సంస్థ ఇప్పటికే కెమికల్ గ్రౌటింగ్ చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ మరోచోట చిన్న చిన్న సీపేజ్‌లు కనిపిస్తున్నాయి. దీంతో సీపేజ్‌లకు పూర్తిస్థాయి ట్రీట్‌మెంట్ చేయడంతోపాటు బ్యారేజీలోని లోపాలను కనుగొనేందుకు ప్రభుత్వం పార్సన్ సంస్థకు ఇన్వెస్టిగేషన్ బాధ్యతలను అప్పగించింది. అయితే నీటిని పూర్తిగా ఖాళీ చేయడంతో బ్యారేజీ పొడవునా 1.6 కిలోమీటర్ల దూరం వరకు లక్ష క్యూబిక్ మీటర్ల మేర గేట్ల వద్ద అర మీటరు ఎత్తులో ఇసుక పేరుకుంది. దీంతో బ్యారేజీలో సమగ్ర సర్వే చేసేందుకు వీలవుతుందా అన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ఇసుక తీయకపోతే ఫౌండేషన్, పియర్, ర్యాఫ్ట్‌ల కింద ఖాళీ ప్రాంతం ఎక్కడ ఎంత మేర ఉందనేది తెలియదని ఇంజనీర్లు చెబుతున్నారు. ఇసుక తొలగించిన తరువాతనే సీపేజీ లీకేజీపై విశ్లేషణ సాధ్యం అవుతుందని అంటున్నారు. గేట్లు కూడా పాడైపోయినట్లు సమాచారం.

## మార్చి 31 వరకు ఉల్లి ఎగుమతులపై నిషేధం

న్యూ ఢిల్లీ, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): దేశీయ మార్కెట్ స్థిరత్వం కోసం భారతదేశం మార్చి 31 వరకు ఉల్లిపాయల ఎగుమతి నిషేధాన్ని పొడిగించింది కేంద్రం. మార్చి 31 వరకు ఉల్లి ఎగుమతులపై నిషేధం కొనసాగుతుందని కేంద్రం పునరుద్ఘాటించింది. దేశీయ వినియోగదారులకు సరసమైన ధరలకు ఉల్లి అందుబాటులో ఉండేలా గతేడాది డిసెంబర్ 8 నుంచి ఈ ఏడాది మార్చి 31 వరకు ఉల్లి ఎగుమతిపై నిషేధం విధించారు. ఖరీఫ్ రాక ఆలస్యం, ఉల్లి ఎగుమతి పరిమాణం మరియు టర్కీ, ఈజిప్ట్ మరియు ఇరాన్ వంటి ప్రధాన సరఫరాదారులు విధించిన వాణిజ్యం మరియు వాణిజ్యేతర పరిమితులు వంటి ప్రపంచ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం ధరల స్థిరీకరణ నిధి కింద రైతుల నుంచి ఉల్లిని నిరంతరం సేకరిస్తోంది.

## కొత్త గ్రూప్-1 నోటిఫికేషన్ ముసుగులో కోచింగ్ కేంద్రాల మాఫియా

తెలంగాణ బ్యూరో, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): నోటిఫికేషన్‌లు ఇవ్వకుండా నిరుద్యోగులను సీఎం రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు లక్షల ఉద్యోగాలు రాష్ట్రంలో ఖాళీ ఉన్నాయని అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పి చెప్పి రెండునెలలు దాటినా దాటవేత ధోరణి అవలంభిస్తున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి మాట మీద నిలబడుతాడు, నోటిఫికేషన్లు వేస్తాడు అని నిరుద్యోగులు ఆశ పడ్డారన్నారు. మంత్రి వర్గ సమావేశాలు నిర్వహించినా కానీ ఒక్క సమావేశంలో కూడా జాబ్ క్యాలెండర్‌పై నిర్ణయం తీసుకోలేదని ఆరోపించారు. సుప్రీంకోర్టులో కేస్ ఉన్నా దాన్ని పట్టించుకోకుండా పాత నోటిఫికేషన్ రద్దు చేశారని, మళ్లీ కొత్తగా వాటికి కొన్ని పోస్టులు కలిపి కొత్త నోటిఫికేషన్ ఇచ్చారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన కొత్త గ్రూప్-1 నోటిఫికేషన్ వెనుక కోచింగ్ కేంద్రాల మాఫియా ఉందన్నారు. గ్రూప్ 2 ఎగ్జామ్‌ను వెంటనే నిర్వహించాలని, కొత్త నోటిఫికేషన్ విడుదల చేయకుండా పాత నోటిఫికేషన్ కంటిన్యూ చేయాలని కోరారు. కొత్త నోటిఫికేషన్ల ద్వారా మళ్లీ కోచింగ్‌కు వెళ్లాల్సిన అవసరం ఉంటుందని, దీనితో నిరుద్యోగులపై ఆర్థిక భారం అవుతుందన్నారు. బిస్వాల్ కమిటీ నివేదిక బయట పెట్టడం లేదని, గతంలో కోదండరాం రెడ్డి జాబ్ క్యాలెండర్ అని, ఇప్పుడు ఎందుకు నోరు మెదపడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ ఇచ్చిన నోటిఫికేషన్‌లు రద్దు చేసి కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి లబ్ధి పొందాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్వీ నాయకుడు తుంగ బాలు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండా గత కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించిన వాటికే నియామక పత్రాలు ఇచ్చారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి నిరుద్యోగులను మాయ చేస్తున్నాడని మండిపడ్డారు. మెగా డీఎస్సీ ఎటుపోయిందో చెప్పాలని డిమాండ్ చేశారు. నలుగురు గురుకుల విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటే ఒక్క కాంగ్రెస్ మంత్రి స్పందించలేదని మండిపడ్డారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# మతం ఒక రక్షణ కవచం

'నా దేశంలో బుద్ధిహీనుల సంత వుంది వారు అమాయక ప్రజలతో కొబ్బరి కాయలోని ఆరోగ్యకరమైన, పౌష్టిక విలువలున్న నీటిని మురికి నీటిలో పోయిస్తారు. నదిలోని మురికి నీటిని పవిత్ర జలంగా నమ్మించి తాగిస్తారు" అని అన్నారు డా. బి.ఆర్. అంబేద్కర్. ప్రపంచ వ్యాప్తంగా నిరంతరం ఎన్నో నేరాలు, ఘోరాలు జరుగుతున్నాయి. ఇందులో చిన్నచితకవి కొన్నయితే, పెద్ద ఎత్తున జరిగేవి మరికొన్ని. ఆకలి తట్టుకోలేకో, పేదరికంలో మగ్గిపోలేకో చేసే చిన్నచిన్న నేరాలకు తప్పక శిక్షలంటాయి. అదే అధికార బలంతోనో, అండదండలతోనో జరిగే వాటికి శిక్షలుండవు. ముఖ్యమంగా మన దేశంలో మతపరంగా, కులపరంగా, వర్గపరంగా విభజింపబడి వున్న చోట అధిక సంఖ్యాకులు ఎలా మోసపోతుంటారో చూద్దాం. జనంలో అధిక సంఖ్యాకులు వీళ్ళే గనక.. జాగ్రత్త పడాల్సిందే వీళ్ళే! మతం నైతిక విలువల్ని పెంచేదే గనక అయితే, ఫాదర్‌లు, పూజారులు, ముల్లాలు చిన్న పిల్లల్ని రేప్ ఎందుకు చేస్తారూ? మత విశ్వాసకులు మానవ బాంబులుగా ఎందుకు తయారవుతారూ? మతం అంటేనే ఊహాజనితం అందులో మరి సత్యానికెక్కడ తావుందీ? అట్లని అబద్ధం చెప్పే హక్కు కూడా మతానికి లేదు. ప్రమాదవశాత్తూ కరెంటు షాక్ కొట్టి మరణించిన యువకుడిని స్వస్థత ప్రార్థనతో తిరిగి 'బతికించాడు' ఒక ఎవాంగ్లిస్ట్ పాల్ దినకరన్ షో రక్తి కట్టించాడు. కాని, అనారోగ్యంతో చనిపోయిన తన తండ్రిని బతికించుకోలేక పోయాడు. క్రీస్తు విగ్రహానికి హృదయం వుండే చోట ఎల్ఇడి లైట్లు కనపడకుండా అమర్చి, మహత్తు కింద మార్చి జనాన్ని మోసం చేస్తున్నారు. పాస్టర్ మిలన్ ముప్పయి పెళ్ళిళ్ళు చేసుకున్నాడు. కొందరిపై అత్యాచారం చేశారు. చివరకు మేకల దొంగతనం చేసులో పట్టుబడ్డాడు. ఈయన తమిళనాడు, తిరునల్వేలి జిల్లా, ఉక్కిరన్ కోట ప్రాంతానికి చెందిన పాస్టర్. ఒక ఎఫ్.బి.డాట్‌కామ్ క్రిస్టియన్ ట్రూతర్స్ యునైటెడ్ వారు ఈ విధంగా ప్రకటించారు. "మీ ఆదాయంలో పెద్ద మొత్తం దేవుడికి ఇమ్మని నేను సూచిస్తాను. దేవుడికి ఇమ్మంటున్నానంటే, అది నా కివ్వమంటున్నానన్న మాట. మల్టీ మిలియన్ డాలర్లతో నేను మరో కొత్త భవనం కొనుక్కొంటానన్న మాట. దైవ విశ్వాసకులు మాత్రం వారి దైనందిన కార్యక్రమాలకు సరిపడనంత డబ్బు లేక ఇబ్బంది పడుతుంటారు. అది వేరే విషయమన్న మాట!" అన్ని మతాల ప్రార్థనా స్థలాలలో ఫ్యాన్లు, కూలర్లు పెట్టడం చూస్తుంటాం. అవి దేవుడికి కాదు, పూజారుల కోసమని అనుకోవచ్చు. కాని ఉత్తర భారతదేశంలోని కొన్ని దేవాలయాలలో దేవుడి విగ్రహాలకు ఉన్ని బట్టలు తొడిగారు. అసలు దేవుడే ఒక భ్రమ అయితే, మళ్ళీ భ్రమలకు చలి పెట్టడాలు, ఉక్కపోతలూనా? గుడ్డితనం వ్యక్తిని మాత్రమే బాధిస్తుంది. గుడ్డి నమ్మకాలు వ్యవస్థను అంధత్వంతో పీడిస్తాయి. ప్రార్థనా స్థలాల ముందు ఆకలితో అడుక్కునే వారికి దేవుడు పట్టెడన్నం పెట్టలేకపోతుంటే ఇక కోట్ల మంది కోర్కెలు ఎలా తీర్చగలడూ? మత ఛాందసం, బూజుపట్టిన భావజాలం మెదడ్లలో నింపుకున్న వారు చేస్తున్న అకృత్యాలు రోజూ కళ్ళ ముందే చూస్తున్నాం. పదిహేడేళ్ళ పెళ్ళి కుమార్తె తను కన్యనే అని తొలి రాత్రి భర్తకు నిరూపించలేకపోయింది. భర్త ఆమెను శోభనం గదిలోనే చంపేశాడు. మనం 21వ శతాబ్దంలోనే వున్నామా? ఎవరు, ఎవరినైనా, ఎక్కడైనా చంపేయగల ఆటవిక సమాజంలో వున్నామా? సన్నగా, పీలగా, బలహీనంగా వుండే ఆ పెళ్ళి కూతురు శోభనం గదిలో తనను తాను రక్షించుకోలేకపోయింది. ఆటలాడే కన్నె పిల్లలకు కన్నెపొర చిరిగిపోవడం సహజం. 'వధూవరులు అగ్నిచుట్టూ ఏడుసార్లు ఎందుకు తిరుగుతారు?' అన్న దానికి వేద సైన్స్ పండితులు ఇచ్చే వివరణ ఇలా వుంటుంది ఒక వృత్తంలో 360 డిగ్రీలుంటాయి. అది 1 నుండి 9 సంఖ్యలలో ఒక్క ఏడుతో తప్ప అన్నింటితో విభజింపబడు తుంది. అందువల్ల అలా ఏడుసార్లు ప్రదక్షిణలు చేయడం వల్ల ఆ జంట విడిపోకుండా' వుంటారని అందులోని గూడార్థమట. మరి అలా హిందూ సంప్రదాయాల ప్రకారం పెండ్లి చేసుకొని కూడా ఎందరో విడిపోతున్నారు కదా? మరి ఈ సూడో సైన్స్ పండితులు దీనికి కారణాలేమైనా చెపుతారా? యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలంలో కొప్పుల రాంరెడ్డి 'కొరుకుడు బాబా' అవతారమెత్తాడు. ఆడామగా అని తేడా లేకుండా రూ 200 ఫీజు తీసుకొని మీదపడి కొరుకుతాడు. తన పంటి గాటు పడితే రోగాలు నయమవుతాయని, సంతానం లేని వారికి సంతానం కలుగుతుందనీ ప్రచారం చేసుకున్నాడు. ఆడవారి ఒళ్ళంతా తడమడం, మగవారిని పడుకోబెట్టి తొక్కడం చేస్తుంటాడు. కొరుకుడు బాబా బాగోతం వీడియోలు తీసిన కొందరు సోషల్ మీడియాలో పెట్టారు. పోలీసులు స్పందించి తహశీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. అలాగే మరో మహిళ సుగుణమ్మ కూడా దేవుడు పూనాడని శిగాలు ఊగుతూ వుంటే, జనాన్ని మోసం చేస్తూ వుంటే అరెస్టు చేశారు. అందుకే జనం విద్యావంతులైతే సరిపోదు. వివేకవంతులు కావాలి. విజ్ఞులు చెప్పే విషయాల గూర్చి ఆలోచించుకుంటూ వుండాలి. ప్రఖ్యాత తెలుగు అభ్యుదయ కవి ఆరుద్ర అంటారు " దేవుడి మీద తిరగబడలేని వాడు ప్రజలను మార్చలేడు. ప్రజలను మార్చకపోతే మూఢాచారాలు అంతరించవు. మూఢాచారాలున్నంత కాలం అభ్యుదయం సాధ్యం కాదు!" అని. దైవ భావన ఒక పిచ్చి చెట్టయితే దానికి కాసిన ఫలాలు జోతిష్యం, వాస్తు, శాంతి పూజలు, తాయెత్తులు, కల్వరి నూనెలు వగైరా. వీటి చాటున నేర గాళ్ళు ఎలా రెచ్చిపోతున్నారో నిత్యం మనం చూస్తూనే వున్నాం. బెంగళూరులో జరిగిన ఒక తాజా ఉదాహరణ విద్య ఇరవై నాలుగేళ్ళ బిసిఎ గ్రాడ్యుయేట్. తలిదండ్రులు విడిపోయినందు వల్ల ఒంటరిదైంది. చుట్టూ ఎన్నో సమస్యలతో ప్రశాంతత కరువై టెలివిజన్‌లో జోతిష్యుడి ప్రకటనకు ఆకర్షింపబడి మోసపోయింది. వెళ్ళి ఆ జోతిష్యుణ్ణి కలిస్తే, పూజల కోసం రూ. 15 వేలు తెమ్మన్నాడు. అంతడబ్బు లేదంటే సగమైనా ఇమ్మనాడు. నానాతంటాలు పడి సగం డబ్బు చెల్లించి పూజ చేయించింది. ఎన్ని నెలలైనా ఫలితం కనిపించలేదు. వెళ్ళి డబ్బు తిరిగి ఇవ్వమని కోరింది. ఫలితం వెంటనే కనిపించాలంటే మరో పద్ధతి వుందని చెప్పాడు జోతిష్యుడు. ఒక రాత్రి బ్రాహ్మణుడితో గడపాలని చెప్పాడు. ఆమె ఒప్పుకోక డబ్బు వాపసు కావాలని పట్టుబట్టింది. తర్వాత ఇస్తానని నమ్మించి వెనక్కి పంపించాడు. మరి కొన్ని రోజులకు జోతిష్యుడే అమ్మాయికి ఫోన్ చేసి పిలిచాడు. తన గురువు వచ్చారని ఆయనైతే అన్ని సమస్యలకు పరిష్కారం చూపుతాడని చెప్పి, అమ్మాయిని మరొకతనికి అప్పగించి వెళ్ళిపోయాడు.

# రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం

**- హాజరైన మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, ఈర్లపల్లి శంకర్**

**- పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికిన జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ అనితా హరనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక**





ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశమునకు విచ్చేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ, జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి కి, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, ఈర్లపల్లి శంకర్ లకు జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ అనితా హరనాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ అనితా హరినాథ్ రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జిల్లా ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశమునకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత మొదటి జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరుగుతున్నదని అన్నారు. మార్పు కోరిన ప్రజలకు మార్పు చేపట్టే బాధ్యత మా పైన ఉంది మార్పులో భాగంగా అనేక మార్పులు పరిపాలనలో కూడా తీసుకువచ్చే విధంగా ఒక కార్యాచరణ తీసుకు రావాలని అధికారులకు సూచిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో జనవరి మాసంలో వారం రోజుల పాటు ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణలో పని చేసిన అధికారులందరికీ ఈ సందర్భంగా మంత్రి అభినందనలు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంలో ఇప్పటి వరకు 15 కోట్ల జీరో టిక్కెట్ లను అందించడం జరిగింది అని అన్నారు. ఈ అంశంపై ఆర్టీసీ వారికి కృతజ్ఞతలు తెలిపామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయల వరకు పెంచడం జరిగిందని తెలిపారు. త్వరలో 200 యూనిట్లు కరెంట్, గ్యాస్ సిలిండర్ పథకాలు అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఎజెండా అంశాలపై జడ్పీ ఛైర్ పర్సన్ అనితా హరినాథ్ రెడ్డి చర్చను ప్రారంభించారు. ఎజెండా అంశాల వారీగా ఉన్న సమస్యలను పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. మిషన్ భగీరథ శాఖపై మంత్రి చర్చిస్తూ ముఖ్యంగా వేసవి సీజన్ ప్రారంభం అవుతున్న దృష్ట్యా,తాగు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఏ ఒక్క నివాస ప్రాంతంలోనూ నీటి ఎద్దడి ఉత్పన్నం కాకుండా, ఇంటింటికి రక్షిత



మంచినీరు సరఫరా జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. అవసరమైనచొట పైప్ లైన్ లీకేజీల మరమ్మత్తులు వంటి ప్రతి అంశంపై దృష్టి సారించాలన్నారు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకొని నీటి సమస్యను పరిష్కరించాలని అన్నారు. నీటి ఎద్దడిని శాశ్వతంగా పరిష్కరిస్తామని మంత్రి తెలిపారు. విద్యాశాఖ పై చర్చిస్తూ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. ఉపాధ్యాయల కొరత లేకుండా చేస్తామని, మార్చి 18వ తేది నుండి పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుంది అని విద్యశాఖ అధికారి అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ పై చర్చిస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రతి పేదవాడికి అన్ని రకాల వైద్య సేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. జిల్లాలో బస్తీ దవాఖానాల ద్వారా ప్రజలకు వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్య మహిళా ద్వారా ప్రతి మంగళవారం కేవలం మహిళలకు పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్, సంబంధిత సిబ్బంది లేకపోవడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఖచ్చితంగా డాక్టర్ మరియు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అధికారులు స్పందిస్తూ ప్రతి ఆరోగ్య కేంద్రంలో ఖచ్చితంగా డాక్టర్ సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉండి ప్రజలకు వైద్యం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా పంచాయతీ శాఖ,మైనింగ్ శాఖ,వ్యవసాయ శాఖ, సంక్షేమ శాఖ,విద్యుత్ శాఖ, వివిధ శాఖలకు సంబంధించి సమీక్షించారు. ఆయా శాఖలకు చెందిన జిల్లా అధికారులు జిల్లా పరిషత్ సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు తెలియజేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, షాద్ నగర్ శాసన సభ్యులు ఈర్లపల్లి శంకర్, జిల్లా కలెక్టర్ కె శశాంక, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కృష్ణ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు, జెడ్పీటీసీలు, ఎంపిపిలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి, భూగర్భ జలాల పరిరక్షణ బాధ్యత మనదే...

**- అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ హనుమంతు కె.జెండగే**

భువనగిరి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20(తీన్మార్ న్యూస్): ప్రకృతి వనరులు, భూగర్భ జలాలను పరిరక్షించు కోవలసిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా కలెక్టర్ హన్మంతు కే.జెండగే అన్నారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించబడిన భూగర్భజలాల వినియోగం, నియంత్రణ, నిర్వహణపై పారిశ్రామిక, వాణిజ్య వేత్తల అవగాహన కార్యక్రమంలో అయన ముఖ్య అతిథిగా హాజరై భూగర్భ జలాల ఆవశ్యకతను గురించి మాట్లాడారు. వాల్టా చట్టం పరిధులు భూగర్భ జలాల వినియోగానికి ప్రభుత్వ అనుమతి తప్పనిసరి కనుక ప్రభుత్వ విధి విధానాలను అనుసరిస్తూ ఎంత మేరకు భూగర్భ జలాలను వినియోగించుకున్నారో అంత పరిమాణంలో వర్షపు నీటిని కృత్రిమ పద్ధతిలో సాంకేతిక విధానం రీచార్జ్ చేసుకోవాలని సూచించారు. పరిశ్రమ కానీ వాణిజ్య సంస్థ కానీ మనుగడ సాధించాలంటే నీరు అవసరం చాలా కనుక ప్రతి పరిశ్రమ విధిగా అనుమతి పొంది, దానికి సంబంధించిన విధి విధానాలను పాటించటం





ద్వారా భవిష్యత్ లో నీటి ఎద్దటిని తట్టుకొని పరిశ్రమలను నిరంతరాయంగా నడుపుకోవచ్చునని అన్నారు. గడిచిన కొన్ని సంత్సరాలు మంచి వర్షాలు కురియడం వలన భువనగిరి జిల్లాలో లభ్యత సంతృప్తి కరంగా ఉన్నదని చెప్పారు. ఈ సంత్సరం ఇప్పటికే -4% వర్షాపాతం లోటుగా కురియడం వలన చెరువులు కుంటల్లో నీటి నిల్వలు తగ్గిపోయి భూగర్భ జలాల నిల్వలు కూడా తగ్గిపోతున్నాయని తెలిపారు. మున్సిపాలిటీ ప్రాంతాల్లో ప్రతి బిల్డింగ్ పర్మిషన్ తో పాటుగా రీచార్జ్ కట్టడములను తప్పనిసరి చేయాలని, తద్వారా భూగర్భ జలాల నిల్వలు పెంపొందించుకోవచ్చునని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. ఈ సంత్సరం వర్షాభావ పరిస్థితుల వలన భూగర్భజలాల మట్టం గత ఏడాదితో పోలిస్తే సరాసరి 2.38 మీటర్ల నీటి మట్టం క్రిందకు పడిపోయిందని తెలిపారు. జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో బోరు బావి త్రవ్వకొనుటకు సంబంధిత అధికారి నుంచి అనుమతి తప్పనిసరిగా పొందాలని, రీచార్జ్ కట్టడాలను తప్పనిసరి చేస్తూ రీచార్జ్ కట్టడాలను నిర్మించుకున్న తరువాత వసూలు చేసిన రుసుములు తిరిగి గృహ యజమానికి చెల్లించాలని సూచించారు. దీని వలన వర్షాకాలంలో వర్షపు నీటిని వృధాగా పోనివ్వకుండా రీచార్జ్ చేయడం ద్వారా రాబోవు రోజుల్లో భూగర్భ జిల్లాల నిల్వలు పెంచుకోవచ్చునని సూచించారు. త్రవ్వకున్న బోరు బావిని కూడా మున్సిపాలిటీ పరిధిగల టౌన్ ప్లానింగ్ అధికారుల వద్ద విధిగా ఫారం-2 లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు. ఇలా రిజిస్ట్రేషన్ చేసుకున్న ప్రతి బోరు బావి ద్వారా ఎంత మేరకు భూగర్భజలాలు తోడుతున్నారో లెక్కలు కట్టి భూగర్భ జలాల నిల్వలు తెలుసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో జ్యోతి కుమార్, డిప్యూటి డైరెక్టర్ భూగర్భజలశాఖ జిల్లాలోని భూగర్భజలాల లభ్యత స్థితిగతులపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్ రెడ్డి జనరల్ మేనేజర్, ఇండస్ట్రీస్ శాఖ, స్వాతిశ్రీ, హైడ్రోజియాలజిస్ట్, టి. మ్యాథ్యూస్,



అసిస్టెంట్ జియో ఫిజిసిస్ట్, సబితా బేగం, పిసిబి అధికారి, స్వప్న టిఎస్ఐఐసి అధికారి మున్సిపల్ కమీషనర్ మరియు హింద్ వేర్, బాంబినో, జియోఫాస్ట్, ఏజిఐ గ్లాస్ ఫ్యాక్టరీ, వల్లభ, హాజెలో, తదితర పరిశ్రమల ప్రతినిధులు హాజరయ్యారు.

# ఇంటర్, పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలి

**- సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం**

భువనగిరి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20(తీన్మార్ న్యూస్): రాబోయే ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో పకండ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులను ఆదేశించారు. మంగళవారం నాడు కాన్ఫరెన్స్ హాలులో ఆయన ఇంటర్మీడియట్, విద్యాశాఖ, సంబంధిత శాఖల అధికారులతో రాబోయే ఇంటర్మీడియట్, పదవ తరగతి పరీక్షలకు తీసుకోవాల్సిన చర్యలను, బాధ్యతలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఈనెల 28 నుండి వచ్చే మార్చి 16 వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించబడుతున్నందున జిల్లాలో 30 పరీక్షా కేంద్రాల ద్వారా మెదటి, రెండవ సంవత్సరం కలిపి మొత్తం 12,559 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని, ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్ష నిర్వహించబడుతుందని, ఉదయం 9.00 గంటల తరువాత విద్యార్థులను పరీక్షా కేంద్రాల లోపలికి అనుమతించబడరని తెలిపారు. సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు క్షేత్రస్థాయిలో పనిచేస్తాయని తెలిపారు. వచ్చే మార్చి 18 నుండి ఏప్రిల్ 2 వ తేదీ వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహించబడతున్నాయని, మొత్తం 51 పరీక్షా కేంద్రాల ద్వారా 9402 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు వ్రాస్తున్నారని తెలిపారు. ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేసి పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షల నిర్వహణకు సంబంధిత అధికారులు సమన్వయంతో దిగ్విజయంగా



పరీక్షల నిర్వహణను పూర్తి చేయాలని, పరీక్షా సమయంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం ఉండరాదని, త్రాగునీరు, టాయ్లెట్స్, ఫ్యాన్స్, వెలుతురు, తగిన వసతులు ఉండాలని, ప్రాథమిక చికిత్సతో పాటు వైద్య బృందాలు అందుబాటులో ఉండాలని, పరీక్షా కేంద్రాలలో తగినంత ఫర్నీచర్, సిసి కెమెరాల పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా ఆర్.టి.సి. బస్సులు పరీక్షా కేంద్రాలకు విద్యార్థులను పరీక్షా సమయం కంటే ముందుగానే తీసుకువచ్చేలా ప్లాన్ చేసుకోవాలని, బస్సుల ఫిట్నెస్ చెక్ చేసుకోవలని, రవాణా సదుపాయం లేని ప్రాంతాలలో విద్యార్థులను తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్మార్ట్ ఫోన్లు, మొబైల్స్, స్మార్ట్ వాచీలను పరీక్షా కేంద్రాలలో అనుమతించబడవని తెలిపారు. పరీక్షల అనంతరం జవాబు పత్రాలను క్లోజ్డ్ వెహికిల్లో తరలించే విధంగా విద్యాశాఖ, తపాల శాఖ తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ అన్ని పరీక్షా కేంద్రాల వద్ద తగినంత బందోబస్తు ఏర్పాటు చేస్తామని, పరీక్షా కేంద్రాల సమీపంలో 144 సెక్షన్ అమలులో వుంటుందని, పరీక్షా సమయంలో జీరాక్సు కేంద్రాలు మూసివేసేలా చర్యలు తీసుకుంటామని, నిబంధలన అతిక్రమిస్తే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు ఎ.భాస్కరరావు, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణ రెడ్డి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రాబోయే పార్లమెంట్ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

### - ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు చేయాలని సూచన

భువనగిరి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20(తీన్మార్ న్యూస్): రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే వివిధ టీములకు సూచించారు. మంగళవారం నాడు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్, వీడియో సర్వెలెన్స్, వీడియో వ్యూయింగ్, ఎంసిసి, తదితర టీముల అధికారులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పట్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. టీములను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి ఎన్నికలలో పాల్గొనేందుకు సమాన అవకాశాలు కల్పించేందుకు భారత ఎన్నికల కమిషన్ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రవేశపెట్టిందని, దీనిని అధికారులు కట్టుదిట్టంగా అమలు చేసేందుకు ఎన్నికల మార్గదర్శకాలు, నియమావళిపై సంపూర్ణ





అవగాహన కలిగి ఉండాలని, బృందాలకు కేటాయించిన విధులు, నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటిస్తూ క్షేత్రస్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే సమయంలో ముందస్తుగా ఆధారాలు సేకరించాలని, రిటర్నింగ్ అధికారికి సమాచారం అందించాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ప్రజల నుండి సి- విజల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకు స్పందించి వాటికి నిర్దేశిత సమయంలో పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సీజ్ చేసిన డబ్బు, వస్తువులను ఈఎస్ఎంఎస్ యాప్ లో ఎప్పటికప్పుడు అప్లోడ్ చేయాలని, సీజ్ చేసే సమయంలో వీడియోగ్రఫీ తప్పనిసరి ఉండాలని సూచించారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని, కోడ్ అమలులోకి వచ్చిన 24, 48, 72 గంటలలో చేసే విధుల పట్ల పూర్తి అవగాహన ఉండాలని అన్నారు.



ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తే ఎన్నికలలో దుర్వినియోగాన్ని అరికట్టవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎ.భాస్కరరావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, భువనగిరి ఆర్డీవో అమరేందర్, తాసిల్దారులు, ఎంపీడీవోలు, వివిధ టీముల సభ్యులు ఉన్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా స్థాయి ట్రైనర్స్ నర్సిరెడ్డి, హరినాథరెడ్డి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.



# సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మంచాల జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి



మంచాల, ఫిబ్రవరి 20(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా సర్వసభ్య సమావేశంలో మంచాల మండలం జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి మంగళవారం రోజు పాల్గొన్నారు. అనంతరం జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి మంచాల మండలంలోని వివిధ అంశాలపై మాట్లాడారు. ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి, జిల్లాలోని వివిధ నియోజకవర్గాల ఎమ్మెల్యేలు,వివిధ మండలాల జడ్పీటీసీలు అన్ని శాఖల సంబంధిత అధికారులు తదితరులు

# యాచారం మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ కుమార్ ని కలిసిన కాంగ్రెస్ నాయకులు




యాచారం, ఫిబ్రవరి 20(తీన్మార్ న్యూస్): యాచారం మండల నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా భాధ్యతలు చేపట్టినటువంటి శంకర్ కుమార్ ని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ ఆధ్వర్యం లో మల్కిజ్ గూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ దేరంగుల పాండు, ప్రధానకార్యదర్శి వరికుప్పల అజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సన్మానించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా వరికుప్పల సుధాకర్ యాచారం మండలం లో శాంతి భద్రతలకు విఘాతము కలుగకుండా బాగా చూడాలని, కాపాడాలని అదేవిధంగా డ్రగ్స్, గంజాయి లాంటి మాధకద్రవ్యాలకు యువత దూరంగా ఉండేలా చర్యలు చేపట్టాలని చూడాలని, కాపాడాలని సిఐ ని కోరారు. అనంతరం సిఐ శంకర్ కుమార్ మాట్లాడుతూ చట్టాల పరిరక్షణకు మీ అందరి సహకారం అందించాలని వారిని కోరారు.

# పెండింగ్ లో ఉన్న 3 నెలల వేతనాలు వెంటనే చెల్లించాలి

### - సీఐటీయూ డిమాండ్

రంగారెడ్డి, ఫిబ్రవరి 20(తీన్మార్ న్యూస్): తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న మూడు నెలల వేతనాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 11 నుండి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేశాము. 4వ తేదీన అంగన్వాడీ జేఏసీ సిఐటియు మరియు ఏఐటియుసి రాష్ట్ర నాయకత్వంతో నాటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ఐసిడిఎస్





మంత్రి సత్యవతి రాథోడ్ లతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పర్మనెంట్ బెనిఫిట్స్ అంగన్వాడి టీచర్లకు రెండు లక్షల ఆయనకు ఒక లక్ష ఆసరా పెన్షన్ చెల్లిస్తామని 65 సంవత్సరాలు లోపు రిటైర్మెంట్ అంగన్వాడీ టీచర్లకు ఆయనకు పిఆర్ఎస్ వర్తింప చేస్తామని తెలంగాణ రాష్ట్రం రెండవ పిఆర్సిలో ప్రభుత్వోద్యోగులకు ప్రకటించిన 5% ఐఆర్ అంగన్వాడీ ఉద్యోగులకు వర్తింప చేస్తామని, మినీ అంగన్వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా సెలవు ఆన్లైన్ ఒకే యాప్ ఉండే విధంగా చేస్తామని మిగిలిన సమస్యలపై వాటిని ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ సమక్షంలో చర్చలు జరిపి పరిష్కరిస్తామని చెప్పారు. మంత్రులు ఇచ్చిన హామీ ప్రకారం అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె 2023 అక్టోబర్ 4న విరమించమని గుర్తు చేశారు. ఆ ప్రభుత్వం పోయింది. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం ఎన్నికల మనిపెస్టో లో చెప్పిన విధంగా మా సమస్యలు పరిష్కారం చేస్తుందని అనుకున్నాము కానీ 3 నెలలు అవుతున్నా ఇప్పటివరకు జీతాలు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. టీచర్లు ఆయాలు జీవనం కొనసాగించాలంటే చాలా ఇబ్బందిగా ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా వెంటనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. మే నెలలో ఎండాకాలం సెలవులు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని అంగన్వాడీల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని ఇతర డిమాండ్లన్నింటినీ పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాజు, యూనియన్ జిల్లా కార్యదర్శి కవిత, అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, సీఐటీయూ ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పోచమోని కృష్ణ, సిహెచ్ ఎల్లేష్, అంగన్వాడి యూనియన్ జిల్లా నాయకులు అంగన్వాడీ యూనియన్ జిల్లా కోశాధికారి లక్ష్మీ, జిల్లా ఉపాధ్యక్షురాలు నాగమణి, జిల్లా నాయకులు వైదేవి, బేబీ బాలమణి, జయమ్మ, యాదమ్మ, లక్ష్మి, జ్యోతి, సుకన్యల తోపాటు 600 మంది అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

# పసలేని అవిశ్వాసం... మళ్ళీ గెలిచేది మేయర్ కావ్య

### - ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ కావ్య చేసిన అభివృద్ధి చిరస్థాయిగా నిలుస్తుంది
### - డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ పై పీడీ యాక్ట్ నమోదు చేయాలి
### - 26 మంది కార్పొరేటర్లు... బీఆర్ఎస్కు చెందిన వారే
### - మేయర్ పీఠం మళ్ళీ బీఆర్ఎస్ కార్పొరేటర్ ఎక్కుతారు
### - జవహర్ నగర్ తెలంగాణ ఉద్యమకారులు

జవహర్నగర్, ఫిబ్రవరి 20(తీన్మార్): జవహర్ నగర్ లో రెడ్డిశెట్టి శ్రీనివాస్ మయా మాటలు విని బీఆర్ఎస్ కార్పొరేటర్లే బీఆర్ఎస్పి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం పెట్టేరే తప్ప ఒరిగిందేమీ లేదని, 28మంది కార్పొరేటర్లు బీఆర్ఎస్కు చెందినవారేనని, మళ్ళీ బీఆర్ఎస్ కార్పొరేటరే మేయర్ పీఠం ఎక్కుతారని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య చేసిన అభివృద్దే చిరస్థాయిగా నిలుస్తుంది జవహర్ నగర్ తెలంగాణ ఉద్యమకారులు అన్నారు. మంగళవారం జవహర్నగర్ కార్పొరేషన్లో తెలంగాణ ఉద్యమకారుడు పిన్నోజు సుధాకరాచారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ కావ్య చేసిన అభివృద్ధి ప్రజల్లో చిరస్థాయిగా నిలుస్తుందని తెలుపుతు



విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీకి ఉద్యమకారులు ఎప్పుడు అండగా నిలుస్తారని, పార్టీలు మారేవారు రెడ్డి శెట్టి శ్రీనివాస్ చరిత్ర హీనులుగా మిగులుతారని, బీఆర్ఎస్ ప్రభుత్వం 10ఏళ్ళలో చేసిన ప్రగతి 100ఏళ్ళ ముందుకు తీసుకెళ్ళిందని అన్నారు. పార్టీలు మారే కార్పొరేటర్లు రాజీనామా చేసి వెళ్ళాలని, లేకుంటే రానున్న కాలంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి, మాజీ మేయర్ మేకల కావ్య జవహర్నగర్ను ప్రగతిపథంలోకి తీసుకెళ్ళి ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్కు బ్రహ్మరథం పడుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ప్రకాశ్, నర్సింహా, సతీష్ యాదవ్, కాశీం, ఎల్లస్వామి, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణ కోసం ఇంధన సంస్థల మాక్ డ్రిల్

### - మాక్ డ్రిల్ పరిశీలించిన జిల్లా ఎస్పి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 20(తీన్మార్ న్యూస్): ప్రమాదాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని ప్రముఖ ఇంధన సంస్థలకు ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ తెలిపారు. పెట్రోలియం, గ్యాస్ పైప్ లైన్ నిర్వహణ, ప్రమాదాల నివారణ, ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి రైతులు, ప్రజలకు అవగాహన కల్పించడం లో భాగంగా ప్రముఖ ఇంధన సంస్థలు హిందూస్తాన్ పెట్రోలియం, గెయిల్ ఇండియా లిమిటెడ్, పిఐఎల్ పెట్రోలియం సంస్థల అధ్వర్యంలో సూర్యాపేట రూరల్ పరిధి కేసారం గ్రామ శివారులో నిర్వహించిన మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ పరిశీలించారు. సంస్థ ల ప్రతినిధులు మాట్లాడుతూ ప్రమాదాల ముందస్తు సూచికకు గాను నిత్యం పర్యవేక్షణ,





పూర్తి అత్యాధునిక సెన్సార్ సిస్టం తో అలారం ఏర్పాటు ఉన్నది ఎస్పికి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ వ్యవసాయ పనులు, రోడ్డు పనులు, బోర్ వెల్ పనులు, పట్టి తవ్వకాల సమయంలో ఇంధన పైప్ లైన్స్ లీక్ అవడంతో వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నది, దీనిపై సంస్థలు పూర్తిగా నిఘా ఉంచాలని తెలిపినారు. ప్రజలు, రైతులు, వ్యాపారులు మొదలగు వారు పనుల కార్యకలాపాల నిమిత్తం పైప్ లైన్ వెళ్ళే మార్గంలో, వ్యవసాయ భూముల్లో తవ్వకాలు జరిపేటప్పుడు, బోర్ లు, డ్రిల్లింగ్ వేసేటప్పుడు సంస్థలకు సమాచారం అందించి ప్రమాదాల జరగకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఈ మాక్ డ్రిల్ నందు డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, పిఐఎల్ సంస్థ ప్రతినిధులు కిషోర్, దుర్గా ప్రసాద్, గేయిల్ సంస్థ డిజిఎం యోగేష్, చీఫ్ మేనేజర్ వెంగల రావు, హెచ్పీసిఎల్ డిజిఎం అంకయ్య, ఆపరేషన్స్ ఆఫీసర్ గౌతమ్ రాజ్, స్థానిక ప్రజలు, అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు

### - నేడు కళ్యాణ మహోత్సవం
### - హాజరు కానున్న ఎమ్మెల్యే లు వేముల వీరేశం, కుంభం అనిల్ కుమార్ రెడ్డి

రామన్నపేట, ఫిబ్రవరి 20(తీన్మార్ న్యూస్): మండలంలోని సిరిపురం గ్రామంలో శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభోపేతంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం గణపతి పూజ, పుణ్యావాచనం, రక్షబంధనం, అగ్ని ప్రతిష్టాపన, ధ్వాజారోహణ, చతుర్వేద స్వస్తి తీర్థ ప్రసాద ఘోష్టి కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఏళ్ల బుచ్చిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ 21న స్వామి వారికి రుద్రాభిషేకం, మంగళ స్నానాలు, విశేష అలంకరణ, ఎదురుకోలోత్సవం, మూల మంత్రము, హెూమం కార్యక్రమాల అనంతరం సాయంత్రం 5 గంటలకు శ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఇట్టి కార్యక్రమానికి నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొననున్నారు. కళ్యాణ మహోత్సవం అనంతరం. ఏళ్ల రాజశేఖర్ రెడ్డి, బోడే శ్రీనివాసరెడ్డి, పల్లె మల్లికార్జునరెడ్డి, పాండు యాదవ్ ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. 22న పరివార దేవతల మూల మంత్ర హెూమాలు, చండీ హెూమం, రుద్ర హెూమం, మహా పూర్ణాహుతి హారతి, తదితర కార్యక్రమాలు ఉంటాయని ఆయన తెలిపారు. గ్రామం, ఇతర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.



ముస్తాబైన ఆలయం

# శ్రీ సంత్ సేవలాల్ మహారాజును ఆదర్శంగా తీసుకోవాలి

### - ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్

పాలకవీడు, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): బంజారాల ఆరాధ్య దైవమైన శ్రీసంత్ సేవాలాల్ మహారాజును ఆదర్శంగా తీసుకోవాలని ఎంపీపీ భూక్యా గోపాల్ నాయక్ అన్నారు. పాలకవీడు మండలం, జాన్ పహాడ్ దర్గా గ్రామ పంచాయతీ కల్మెట్ తండాలో గిరిజన శక్తి రాష్ట్ర కార్యదర్శి మధు నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి ఉత్సవాలలో భాగంగా భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించారు. సేవాలాల్ పూజారి రమేష్ మహారాజు సేవాలాల్





చరిత్రను ప్రజలకు వివరించారు. మధు నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని ఆప్షన్ హాలిడే గా ప్రకటించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో తండ పెద్దలు లకపతి నాయక్, సర్పంచ్ గోరి ఎంపీటీసీ విజయ వెంకటి, గిరిజన నాయకులు ధరావత్ బాల్సన్ నాయక్, బనావత్ సైదా నాయక్, మాజీ ఎంపిటిసి శివరాం నాయక్, మోతిలాల్, వెంకటేశ్వర్లు, నాగరాజు, శోభన్, సైదా, బదియా, ధిప్ల, వీరన్న, శేషు, శోభన్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నం ఏసీపీ ని కలిసిన

## యూత్ కాంగ్రెస్ నాయకులు




ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 20 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం ఏసీపీ గా నూతనంగా నియమితులైన కెపివి రాజు ని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ నాయకులు మంగళవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు ఎసిపితో పలు విషయాలపై చర్చించారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో శాంతి భద్రతలను కాపాడేందుకు యూత్ కాంగ్రెస్ తరపున అన్ని రకాలుగా పోలీస్ శాఖ వారికి సహకరిస్తామని అన్నారు. అనంతరం ఎసిపి మాట్లాడుతూ, చట్టాల పరిరక్షణకు మీ అందరి సహకారం అందించాలని వారిని కోరారు. ఈ యొక్క కార్యక్రమం లో యూత్ కాంగ్రెస్ నాయకులు మహ్మద్ సోహెల్, మహ్మద్ నవాజ్, షానవాజ్ షా, మహమ్మద్ అమీర్, తధితరులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న పంటలు....





## - సాగర్ ఆయకట్టు రైతుల ఆందోళన

గరిడేపల్లి, ఫిబ్రవరి 20(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విజ్ఞప్తి చేస్తున్న రైతులు సొంత నియోజకవర్గం హుజూర్నగర్ లోని గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు మండలం ప్రజలు తాగు సాగునీరు అరణ్య ఘోష వినిపిస్తుంది కల్మల చెరువు గ్రామంలో రైతులు వేసిన పంటలు ఎండిపోవడంతో నిరసన వ్యక్తం చేస్తూ, పురుగుల మందు తాగే పరిస్థితి తెలంగాణ రైతులు వచ్చారంటూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్నటువంటి రైతు వ్యతిరేక విధానాలకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తక్షణమే సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేసి మిర్యాలగూడ, హుజూర్నగర్, కోదాడ, ఆయకట్టు రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన తహశీల్దార్, ఎంపిడిఓ ను కలిసిన

## యాచారం ఎమ్మార్పిఎస్ నాయకులు





యాచారం, ఫిబ్రవరి 20(తీన్మార్ న్యూస్ ): యాచారం మండలానికి నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ అయ్యప్ప, ఎంపిడిఓ నరెందర్ రెడ్డి ని యాచారం మండల ఎమ్మార్పిఎస్ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం యాచారం మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర ఉన్న ఎస్సిల దుకాణ సముదాయాలను మరమత్తులు చేయాలని ఎంపిడిఓ ని కోరారు. ఈ యొక్క కార్యక్రమం లో డిప్యూటి తహసిల్దార్ సాగర్, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు బోడ క్రిష్ణ, వి హెచిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాళ్ళ జంగయ్య, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చింతుల్ల సాయిలు, జోగు అంజయ్య, కంబాలపల్లి సాయిలు, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు మూలి మహేష్, తధితరులు పాల్గొన్నారు.

# అయోధ్య రాముల వారి

# సందర్శనార్థం వెళ్లిన రామ భక్తులు

నేరేడుచర్ల, ఫిబ్రవరి 21(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలం నుండి భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు అయోధ్య రాముల వారి సందర్శనార్థం వెళుతున్న రామ భక్తులను భువనగిరి రైల్వేస్టేషన్లో కలిసి అనంతరం అయోధ్య యాత్రను ప్రారంభించిన సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి మరియు బిజెపి రాష్ట్ర నాయకురాలు చల్ల శ్రీలతరెడ్డి అయోధ్యకు వెళ్ళే వారిలో భారతీయ జనతా పార్టీ నేరేడుచర్ల మండల అధ్యక్షులు పార్తనబోయిన విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి దిద్దకుంట్ల విజయ్ రెడ్డి, సీనియర్ నాయకులు బైరెడ్డి బక్కిరెడ్డి, ఉప్పెళ్ళి ప్రవీణ్, సోమనబోయిన నవీన్, పల్లెంల సైదులు, జొన్నలగడ్డ శ్రీను, దాసరి సైదులు, దారం వెంకన్న, గుర్రం సతీష్, వజ్రాల శివకృష్ణ, బానోతు నరేందర్, కారింగుల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



# సీనియర్ పాత్రికేయులు పానుగంటి కృష్ణయ్య పార్థివ

## దేహానికి ఘనమైన నివాళి




నేరేడుచర్ల, ఫిబ్రవరి 20(తీన్మార్ న్యూస్): నేరేడుచర్ల మండలం, పెంచికలదిన్నె గ్రామంలో నుండి నేరేడుచర్ల పరిసర ప్రాంతాలకు విద్యను ఎందరో విద్యార్థులందించి ఎందరో మహానుభావుల్ని తీర్చిదిద్ది ఒక మంచి గురువుగా అందరి హృదయంలో ఉండి ప్రజల సమస్యలు ఒక పత్రిక రిపోర్టర్ పనిచేసి మంచి గుణసిలి మంచి వ్యక్తిగతం ఉన్న మనిషి పొలిటికల్ సైన్స్, రాజ్యాంగం విలువలు గురించి విద్యార్థులకు వివరిస్తూ గురువు సీనియర్ లెక్చరర్ పానుగంటి కృష్ణయ్య ఇక లేరు ఆయన భౌతిక కాయాన్ని మండల మరియు టౌన్ ఎమ్మార్పీఎస్ పక్షాన, మండల మరియు టౌన్ సిపిఐ పక్షాన ఆయన పార్ధివ దేవానికి ఘన నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ విద్య పరంగా విద్యార్థుల్ని ఉద్యోగస్తులు మార్చిన వ్యక్తి లెక్చరర్, తెలంగాణ ఉద్యమంలో అంశాల్లో పాల్గొన్నారు రిపోర్టర్ సమాజ మార్పు కొరకు తీసుకువచ్చిన యడ వల్లి అరుణ్, చిలక రాజు శీను, గోరు అంతం శ్రీనివాస్, నన్నెపంగా నాగేష్, పాలవాయి ఉదయ్, నివాళులర్పించారు. సిపిఐ పార్టీ నుండి ధనుంజయ నాయుడు, మరియు వారి మిత్రబృతం మరియు పలువురు అఖిలపక్ష బృందం, రిపోర్టర్లు



కృష్ణయ్య, శ్రద్ధాంజలి ఘటించారు.

# మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులతో

## సిసి రోడ్లు పనులు ప్రారంభం



గరిడేపల్లి, ఫిబ్రవరి 20(తీన్మార్ న్యూస్): గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామ లో హుజూర్నగర్ నియోజకవర్గం, పౌరసరఫరాలు నీటిపారుదల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారం నిధులతో పొనుగోడు గ్రామంలో 12,8,3, వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన మాజీ ఎంపీపీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కటికం ఆశా రమేష్ ఈ కార్యక్రమంలో పొనుగోడు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు, గ్రామ పెద్దలు ప్రముఖులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# వరిలో గంధక దుష్ప్రభావ నివారణ చర్యలు పాటించాలి

### - రాయపోల్ ఏఈవో ప్రశాంత్.

రాయపోల్ : వరి పంటలో గంధక దుష్ప్రభావ నివారణ చర్యలు పాటించాలని,వరి పైర్లు గంధక దుష్ప్రభావం వలన తీవ్రంగా నష్టపోతున్నారని రాయపోల్ ఏఈఓ ప్రశాంత్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలం మరియు వేసంగిలో ఒకే పొలంలో సంవత్సరాలు తరబడి వరి సాగుచేయడం వలన వరిలో "సల్ఫైడ్" దుష్ప్రభావాన్ని గమనిస్తామన్నారు. "సల్ఫైడ్" దుష్ప్రభావం వలన 30-50 శాతం వరకు పంట దిగుబడి నష్టపోవడం జరుగుతుందన్నారు. వరిలో ఇటువంటి పరిస్థితికి కారణం స్థానికంగా అధిక నీటి ముంపు, తగిన రీతిలో పంట వేర్లకు గాలి అందకపోవటం నేలలో రసాయన చర్యల వలన మార్పు చెందడం జరుగుతుందన్నారు. ఇనుము ధాతువు లోపం ఉండే పొలాల్లో అలాగే బరువు నేలల్లో సల్ఫైడ్ కలిగిన 20-20-0-13 లాంటి కాంప్లెక్సులను అధికంగా వాడటం లేదా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ని గాని లేదా అమ్మోనియం "సల్ఫైడ్"ని గాని ఎక్కువగా వాడటం వలన ఈ "సల్ఫైడ్" దుష్ప్రభావాన్ని పొలంలో గమనించవచ్చన్నారు. అలాగే సాధారణంగా చెరువుల క్రింద పొలాల్లో, కాలువల కింద నీటి పారుదల ఎల్లప్పుడూ ఉండే పొలాల్లో "సల్ఫైడ్" దుష్ప్రభావాన్ని ఎక్కువగా గమనిస్తాము. ఈ "సల్ఫైడ్" దుష్ప్రభావం వలన వరి నేలల్లో, పంట మధ్యకాలంలో అక్కడక్కడ గుంపులు గుంపులుగా బాగా పెరిగిన పంట మొత్తము పసుపు వర్ణములోకి మారి ఎదుగుదల క్షీణిస్తుందన్నారు. పొలంలోకి దిగి గమనించినట్లయితే మట్టి మెత్తగా ఉండి కాలు చాలా లోతుగా దిగబడిపోతుందని తెలిపారు. అలాగే మట్టి నుంచి కుళ్ళిన వాసనను మనం గమనిస్తామన్నారు. పొలంలో నడుస్తున్నప్పుడు బుడగల రూపంలో గాలి బయటికి రావడం చూస్తాము. నేల నుంచి దుర్గంధపు వాసన మరియు మొక్కను వేర్లతో సహా బయటికి తీసినప్పుడు కూలిపోయిన గుడ్ల వాసన వస్తుంది. వేర్లు పూర్తిగా నల్లగా మారి జీవము లేక కుళ్ళిన వాసన వస్తుందన్నారు. ఈ "సల్ఫైడ్" దుష్ప్రభావం వలన మొక్కలు ఎదుగుదల క్షీణించి చనిపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది అన్నారు. దీని దుష్ప్రభావం నివారణకు పైరు వేయటానికి మడిని తయారు చేయుటకు ముందు ఇటువంటి ప్రాంతాల్లో 1-2 బండ్ల ఎర్రమట్టిని వేసి బాగా కలియబెట్టి ఆరబెట్టడం, భూమిని ఎత్తు చేయటం చేయాలి. పొలంలో ఎత్తు వంపులు లేకుండా సమానంగా ఉండే విధంగా పొలాన్ని తయారు చేసుకోవాలన్నారు. నీరు ఎక్కువగా నిలువ ఉంటే ఈ "సల్ఫైడ్" దుష్ప్రభావం గమనిస్తాం. పంట కాలంలో దుష్ప్రభావం కనిపించినప్పుడు మొక్క వేర్లకు తగిన గాలి తగిలే విధంగా మురుగు నీటిని తీసి పంటను ఆరబెట్టాలి. అదేవిధంగా పొలాన్ని సన్న నెట్టెలు వచ్చే వరకు ఆరగట్టి అప్పుడప్పుడు మళ్ళీ నీరు అందివ్వాలి.



అమ్మోనియం "సల్ఫైడ్" వంటి ఎరువులను ఇలాంటి పొలాల్లో వాడరాదు. లీటర్ నీటికి ప్రోపినెబ్ 3గ్రాములు లేదా 2 గ్రా కార్బెండజిమ్ మరియు మంకోజెబ్ మరియు 10 గ్రా 19.19.19 మరియు 3గ్రా ఫార్ములా 4 మిశ్రమాన్ని కలిపి పిచికారి చేయాలి తెలియజేశారు. ఇలాంటి జాగ్రత్తలు పాటించనట్లయితే వరిలో గంధక దుష్ప్రభావ నివారణ చేపట్టవచ్చున్నారు.

# కుష్టుపై అవగాహన కల్పించాలి

ఎదులాపురం: కుష్టు వ్యాధిపై మరింత అవగాహన కల్పించాలని డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ అన్నారు. ఆదిలాబాద్‌లోని హమాలీవాడ యూపీహెచ్‌సీలో జాతీయ కుష్టు నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి మైక్రో బ్యాక్టీరియా లేప్రే అనే బాక్టీరియా వల్ల వస్తుందన్నారు. స్పర్శ్ పక్షోత్సవాల్లో భాగంగా ఈ నెల30 నుంచి ఫిబ్రవరి 13వ తేదీ వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం కుష్టు నివారణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ గజానన్ మాట్లాడుతూ ఈ వ్యాధికి అన్ని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా మందులు అందజేస్తామన్నారు. అంతకుముందు మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని మహాత్మాగాంధీ చిత్రపటానికి, కుష్టు వ్యాధి కారక సూక్ష్మక్రిమిని కనుగొన్న శాస్త్రవేత్త డాక్టర్ హన్సన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజలందరి సహకారంతో కుష్టు నివారణ సాధ్యమవుతుందని వైద్యురాలు నయనత అన్నారు. మహాత్మా గాంధీజీ వర్ధంతి సందర్భంగా జైనథ్ గ్రామ పంచాయతీలో కుష్టు వ్యాధి నిర్మూలన పక్షోత్సవాల భాగంగా అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేశారు. గ్రామానికి చెందిన కుష్టు వ్యాధిగ్రస్తురాలిని సన్మానించారు. కార్యక్రమంలో సూజర్‌వైజర్ వేణు,



సర్పంచ్ దేవన్న, గణేశ్ యాదవ్, ఆశ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. బోథ్ గ్రామ పంచాయతీలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీలు కుష్టు వ్యాధి నివారణకు ప్రతిజ్ఞ చేశారు.

కుష్టు వ్యాధిపై నివారణకు చర్యలు తీసుకుంటున్నామని ఆరోగ్య పర్యవేక్షకుడు చౌహాన్ చరణ్‌దాస్ అన్నారు. గుంజాల గ్రామంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టు వ్యాధి నివారణకు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది హిమబిందు, ఈశ్వరి, విద్యారాణి, ఉపాధ్యాయుడు రాంరావ్, ఉప సర్పంచ్ చంద, ఆశకార్యకర్తలు సత్యశీల, నాగుబాయి పాల్గొన్నారు.

# హక్కులపై అవగాహన ఉండాలి:కలెక్టర్




నస్పూర్, : ప్రజలు పౌర హక్కులు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, ఆ దిశగా సంబంధిత అధికారులు, జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రాహుల్, డీసీపీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఆర్డీవో రాములు, మంచిర్యాల, జైపూర్ ఏసీపీలు తిరుపతిరెడ్డి, మోహన్, జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ సంచాలకులు పోటు రవీందర్‌రెడ్డితో కలిసి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అట్రాసిటీ పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించి, బాధితులకు సకాలంలో న్యాయం చేయాలని, చట్టంపై ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలన్నారు. 2016 జిల్లా ఏర్పాటు అనంతరం ఇప్పటి వరకు 2012-22 వరకు వివిధ కేసుల్లో 447 మంది బాధితులకు రూ.4,75,44, 750 పరిహారం మంజూరు చేసినట్లు తెలిపారు. కమిటీ సభ్యుల ప్రతిపాదన మేరకు మందమర్రి మండలం ఎర్రగుంటపల్లిలో అ క్రమంగా నిర్వహిస్తున్న బెల్టుషాపులను మూ సివేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. దండేపల్లి మండలం లింగాపూర్‌లో ప్రజల సౌకర్యార్థం అప్రోచ్‌రోడ్డు పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం డీసీపీ మాట్లాడుతూ.. బాధితులకు సత్వర న్యాయం చేసేందుకు విచారణతో పాటు ఎఫ్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేసేందుకు సంబంధిత ఎస్‌హెచ్‌వోలు, సీఐలు, ఎస్ఐల సమన్వయంతో విచారణ ప్రక్రియ వేగంగా జరుపుతామని తెలిపారు. సివిల్ రైట్స్‌డే సందర్భంగా సీఐలు, ఎస్ఐలు గ్రామసభల్లో పాల్గొనేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దుర్గాప్రసాద్, జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం, కమిటీ సభ్యులు వెంకటేశం, అంజయ్య, సత్యనారాయణ, లింగయ్య, స్వచ్ఛంద సంస్థల సభ్యులు మాధవన్, సరోజ, అధికారులు పాల్గొన్నారు. అడవులు, సరస్సులు, నదులు, వన్యప్రాణులతో సహా సహజ పర్యావరణాన్ని రక్షించడం, మెరుగు పర్చడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్‌లో సంబంధిత పోస్టర్లను విడుదల చేశారు.

# 'పది'లో వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా సాగాలి

మంచిర్యాల : పదో తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా బోధన, రివిజన్, ప్రిపరేషన్ చేయించాలని మంచిర్యాల జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ యాదయ్య అన్నారు. జిల్లా కేంద్రంలోని సైన్స్ సెంటర్‌లో జన్నారం, కోటపల్లి, వేమనపల్లి, బెల్లంపల్లి, కాసిపేట, తాండూరు, నెన్నెల, భీమిని, కన్నెపల్లి మండలాల ప్రభుత్వ, కేజీబీవీ, ఎయిడెడ్, మోడల్ స్కూళ్ల హెచ్‌ఎంలతో నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 31వ తేదీలోగా ప్రతి పాఠశాలలో పదో తరగతి సిలబస్ పూర్తి చేయాలని సూచించారు. విద్యార్థులను పరీక్షలకు ఎలా సంసిద్ధులను చేయాలో హెచ్‌ఎంలు రివ్యూ చేస్తూ 100 శాతం ఫలితాలు సాధించడానికి ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు కచ్చితంగా నిర్వహిస్తూ రివిజన్




చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏసీజీఈ దామోదర్ రావు, డీసీఈబీ సెక్రటరీ కొండు భీంరావు, ఎంఈవోలు తిరుపతి రెడ్డి, విజయ్‌కుమార్, ప్రభాకర్, మహేశ్వర్ రెడ్డి, సెక్టోరల్ అధికారి సత్యనారాయణ మూర్తి, యశోధర పాల్గొన్నారు.

# వివాదాస్పద ఉపాధ్యాయులను బదిలీ చేయాలి



ఉట్నూర్:ఉట్నూర్ మండలంలోని లక్కారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న వివాదాస్పద ఉపాధ్యాయులు శామ్యూల్, వీరయ్యలను వెంటనే బదిలీ చేయాలని, లేకుంటే ఆందోళన చేస్తామని లక్కారం గ్రామస్తులు అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలోని ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆత్రం తిరుపతి, నీలాబాయి, అన్నపూర్ణ, తొగరి రఘు, కాల్వ రవి మాట్లాడారు. ఇటీవల ఉన్నత పాఠశాల నూతన భవనానికి పాత పాఠశాల నుంచి విద్యార్థులతో సామగ్రిని మోపిస్తూ ఉన్న ఉపాధ్యాయులను గ్రామస్తులు రాకేశ్ అనే యువకుడు ప్రశ్నించగా ఆయనపై ఉపాధ్యాయుడు శామ్యూల్ దాడిచేశారని, దీంతో రాకేశ్ సైతం ఉపాధ్యాయుడిపై చేయిచేసుకున్నాడని తెలిపారు. ఇదే అదునుగా సదరు ఉపాధ్యాయుడు రాకేశ్‌పై ఉట్నూర్ పోలీసులకు ఫిర్యాదు చేసి కులం పేరుతో దూషించాడని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించాడని వివరించారు. గతంలో ఈ పాఠశాలలో పనిచేసిన స్వామి ఉపాధ్యాయుడిపై కూడా సదరు ఉపాధ్యాయుడు ఇన్‌చార్జి హెచ్‌ఎంగా ఉన్న సమయంలో జిల్లా విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేశాడని, పోలీసులు ఉపాధ్యాయుడిపై ఫోక్స్ చట్టం కేసు నమోదు చేశారని వివరించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు సెలబస్ పూర్తి చేయడంలో విఫలమవతున్నారని ఆరోపించారు. ఈ వివాదస్పద ఉపాధ్యాయులను వెంటనే బదిలీ చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా శాఖ అధికారికి ఫిర్యాదు చేస్తున్నట్లు వివరించారు. ఈ విషయమై ఉపాధ్యాయుడు శామ్యూల్‌ను వివరణ కోరగా.. పాఠశాల సమస్య ఏదైనా ఉంటే పాఠశాల హెచ్‌ఎంను అడిగాలి కాని తనతో వాగ్వాదానికి దిగి తనపై దాడి చేయడం, అసత్య ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు.

# మంథని-మహారాష్ట్రకు ఆర్టీసీ బస్సులు బంద్

మంథని: పెద్దపల్లి జిల్లా మంథని నుంచి మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలకు నడుస్తున్న ఆర్టీసీ బస్సులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. ప్రధానంగా మంథని నుంచి చంద్రాపూర్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం మధ్య చాలాకాలంగా రెండు చొప్పున ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి. అయితే 20 రోజులుగా ఈ మార్గాల్లో అధికారులు బస్సులు నిలిపివేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తుండడంతో ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. అదే సమయంలో లాభాలు మాత్రం రావడం లేదు. ఇలాంటి రూట్లలో నడిచే బస్సులను రద్దు చేస్తూ ఆదాయం అధికంగా ఉండే ప్రాంతాలకు బస్సులను సర్దుబాటు చేస్తున్నారు. ఈ క్రమంలోనే మంథని డిపో నుంచి దూర ప్రాంతాలకు నడిపించే సర్వీసులను నిలిపివేస్తున్నారని సమాచారం. మంథని డివిజన్‌కు చెందిన వేలాది మంది ప్రజలు మహారాష్ట్రలోని చంద్రాపూర్, బల్హార్షా, గుగ్గూస్, బావుపేట్, రాజూరా, వణి, మాంజీరి తదితర ప్రాంతాలకు ఉపాధి కోసం వెళ్లి అక్కడే స్థిరపడ్డారు. మరికొందరు నిత్యం ఇక్కడి నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. వీరికోసం మంథని డిపోనుంచి రోజూ ఉదయం 6.30 గంటలకు, మధ్యాహ్నం 1.30



గంటలకు రెండు బస్సులు నడిపిస్తూ వచ్చారు. ఇప్పుడు వాటిని రద్దుచేయడంతోవారంతా అవస్థలు పడుతున్నారు. గతంలోనాగపూర్, రామగిరి తోపాటు లోకల్ ప్యాసింజర్ రైళ్లు నడవగా.. వాటిద్వారా ప్రయాణం చేసేవారు. ఇప్పుడవి నడవడంలేదు. ఎక్స్‌ప్రెస్ రైళ్లు నడుస్తున్నా.. కాగజ్‌నగర్ వరకు రిజర్వేషన్ చేయించాలి. అక్కడినుంచి మళ్లీ బస్సులనే ఆశ్రయించాలి. బస్సులు రద్దు కావడంతో మంచిర్యాల వరకు సౌకర్యం బాగానే ఉన్నా.. ఆసిఫాబాద్ నుంచి రాజూరా.. అక్కడి నుంచి చంద్రాపూర్, బల్హాం భద్రాద్రి రామచంద్రుడి దర్శనం కోసం మంథని ప్రాంతం నుంచి చాలామంది భక్తులు తరలివెళ్తుంటారు.

# చిత్తశుద్ధి చూపేదెప్పుడు?

సిరిసిల్ల:మురుగు శుద్ధిపై చిత్తశుద్ధి లోపిస్తోంది. వ్యర్థ జలాల నిర్వహణకు సరైన వ్యవస్థ లేక ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. ఫలితంగా అటు పర్యావరణానికి.. ఇటు పట్టణ ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోంది. జిల్లాలోని రెండు పట్టణాల్లోనూ మురుగునీటి నిర్వహణ లేదు. సిరిసిల్ల పురపాలికకు ఏడాది క్రితం ఎస్టీపీ (మురుగు శుద్ధి కేంద్రం) మంజూరైంది. పనులు మాత్రం అసంపూర్తి దశలోనే ఉన్నాయి. వేములవాడ పురపాలికలో ప్రతిపాదనలకే పరిమితమైంది. పట్టణాల్లోని గృహ సముదాయాల నుంచి వెలువడే వ్యర్థ జలాలు నాలాలు, డ్రైయిన్ల ద్వారా నేరుగా వాగుల్లో కలుస్తున్నాయి. ఇలా కాకుండా మురుగంతా ఎస్టీపీలకు తరలించి అక్కడ శుద్ధి చేసి పునర్వినియోగిస్తే కాలుష్యం తగ్గడంతోపాటు పట్టణాల్లో వరద సమస్యకూ ఓ పరిష్కారం లభిస్తుంది. ఇలా చేస్తే పట్టణాలు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో వాటర్ ప్లస్ జాబితాలోకి చేరుతాయి. కేంద్రం నుంచి ప్రోత్సాహకాలు లభిస్తాయి. జిల్లాలోని సిరిసిల్ల పురపాలికలో 33,008 గృహాలు, 92 వేల జనాభా ఉంది. పట్టణం మొత్తానికి పద్మానగర్, వెంకంపేట నుంచి శాంతినగర్ మీదుగా మానేరు, మరోవైపు కొత్తచెరువు శ్రీనగర్‌కాలనీ నుంచి మానేరులోకి మురుగునీరు వెళ్తోంది. పద్మానగర్ ఎగువ నుంచి వచ్చే మురుగంతా వ్యర్థాలతో నేరుగా కొత్తచెరువులోకి వెళ్లకుండా అక్కడ ఈటీపీ (ఎఫ్లూయెంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్)ను ఏర్పాటు చేశారు. వర్షాకాలం వరదనీరు సాఫీగా వెళ్లడంలేదని పక్కన పెట్టారు. దీంతో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు నేరుగా కొత్తచెరువులోకి వెళ్తున్నాయి. దీంతోనే ప్రధాన కాల్వల్లో నీరు సాఫీగా వెళ్లలేని పరిస్థితి. ద్రవ వ్యర్థాలతోపాటు డైయింగ్ యూనిట్ల నుంచి వెలువడుతున్న రంగులు, రసాయనాలు.. రాజరాజేశ్వర జలాశయం వెనక జలాల్లో కలుస్తున్నాయి.៖ రోజుకు సగటున 20 ఎంఎల్‌డీ (మిలియన్ లిక్విడ్ డిశ్చార్జి)లకు పైగా మురుగు వెలువడుతోంది.



రెండేళ్ల క్రితం వరకు మురుగునీరు ఇలా జలాశయంలో కలవడంలో పెద్ద సమస్యలేవీ ఉత్పన్నం కాలేదు. కాగా వేసవిలో జలాశయంలో నీటి నిల్వ 15 టీఎంసీల దిగువకు చేరినపుడు నీటిలో రంగు, గాఢతల స్థాయి పెరుగుతోంది. దీంతో అగ్రహారంలోని భగీరథ నీటి శుద్ధి కేంద్రంలో నిర్వహణ సమస్యలు తలెత్తుతున్నాయి. దీని ప్రభావం గ్రామాలకు శుద్ధజలం సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతోంది. పట్టణం నుంచి వెలువడుతున్న మురుగునీటిని శుద్ధిచేసి జలాశయంలోకి పంపడం ద్వారా ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.సిరిసిల్ల పురపాలికలో రూ.61 కోట్లతో స్టేజ్-1, స్టేజ్-2లో ఎస్టీపీ నిర్మాణం చేపట్టనున్నారు. దీనిలో స్టేజ్-1లో రూ.39 కోట్లతో పనులు జరుగుతున్నాయి. 90 శాతం పనులు పూర్తయ్యాయి. విద్యుత్తు పరికరాలు, మోటార్ల బిగింపు ప్రక్రియ మిగిలి ఉంది. గుత్తేదారుకు రూ.25 కోట్ల వరకు బకాయిలు ఉండటంతో పనులు నెమ్మదించాయి. మార్చితో గుత్తేదారు పనుల గడువు ముగియనుంది. ఈ లోపు పనులు పూర్తి చేయాలి. ఎస్టీపీ పని చేయడం ప్రారంభమైతే పట్టణంలో మురుగునీటి సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

# భగీరథ బాధలు తీరేదెన్నడు?




పెద్దపల్లి : కాల్వశ్రీరాంపూర్ మండలం పెద్దరాతుపల్లి జనాభా 830. గ్రామంలో పైపులైన్ నిర్మించి ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చారు. మొదట్లో కొద్దిగా నీరు వచ్చేది. ప్రస్తుతం గ్రామంలో ఎక్కడా నీరు రావడం లేదు. స్థానికులు పాత పథకాలు, ఇతర వనరులతో అవసరాలు తీర్చుకుంటున్నారు. ఓదెల మండలం ఉప్పరపల్లిలో తరచూ పైపులైన్లు లీకవుతున్నాయి. మరమ్మతు చేసినా పగిలిపోతోంది. దీంతో లీకేజీని అరికట్టకుండా వదిలేశారు. పైపుల లీకుతో నీరు కలుషితమవుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాలకుర్తి మండలం జీడీనగర్‌లో రూ.20 లక్షలతో 20 వేల లీటర్ల సామర్థ్యం కలిగిన రక్షిత తాగునీటి పథకాన్ని నిర్మించారు. నీటి సరఫరా కనెక్షన్ కోసం స్థానికులు రెండేళ్లుగా ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదు. తాగునీటి అవసరాలకు ప్రజలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. జిల్లాలో మిషన్ భగీరథ నీటి సరఫరా అస్తవ్యస్తంగా మారింది. గ్రామాల్లో నాసిరకమైన పనులకు తోడు గతేడాది భారీ వర్షాలకు పైపులైన్లు దెబ్బతిన్నాయి. పైపులైన్ల లీకేజీలపై అటు పంచాయతీ, ఇటు భగీరథ అధికారులకు ఫిర్యాదు చేస్తున్నా స్పందన కరవైంది. పంచాయతీలకు మంజూరు చేసే నిధుల్లో అధికంగా తాగునీటి సరఫరాకే వెచ్చిస్తున్నారు. గ్రామాల్లో తాగునీటి సరఫరాపై సమగ్ర వివరాలు సేకరించాలని మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశించడంతో అధికారులు కార్యక్షేత్రంలోకి దిగారు. వేసవి ఎద్దడి నివారణకు కార్యాచరణ రూపొందిస్తున్నారు. జిల్లాలోని 266 పంచాయతీల పరిధిలోని 436 ఆవాసాల్లో 352 రక్షిత తాగునీటి పథకాలు నిర్మించారు. జిల్లావ్యాప్తంగా 1,47,481 కనెక్షన్లు ఇచ్చారు. ఎల్లంపల్లి జలాశయం నుంచి ప్రతి ఇంటికీ 400 లీటర్ల చొప్పున 1.85 టీఎంసీల నీటిని సరఫరా చేస్తున్నారు. 436 ఆవాసాల్లో పనులు అసంపూర్తిగానే ఉన్నా సంపూర్ణంగా సరఫరా చేస్తున్నట్లు పంచాయతీలు తీర్మానాలిచ్చాయి. ఉన్నతాధికారుల ఒత్తిడితో తీర్మానాలు ఇవ్వాల్సి వచ్చిందని సర్పంచులు చెబుతున్నారు. మిషన్ భగీరథ పథకంలో జిల్లాకు కేటాయించిన మిగులు నిధులతో నిర్మించిన 31 రక్షిత పథకాలు అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. మంథని నియోజకవర్గంలో రెండేళ్లుగా వృథాగా వదిలేశారు. గ్రామాల్లో మరమ్మతులు, నిర్వహణ కోసం ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ (ఓఅండ్‌ఎం)లో జిల్లాకు అవసరమైన నిధుల మంజూరు కోసం ప్రతిపాదించగా అప్పటి ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదు. దీంతో పంచాయతీలకు మరమ్మతు భారంగా మారింది. మంథని మండలం భట్టుపల్లి సమీపంలోని చిన్న గుట్టపై ట్యాంకు నిర్మించి భట్టుపల్లి, ఖాన్‌సాయిపేట, ఆరెంద, వెంకటాపూర్, అడవిసోమన్‌పల్లి గ్రామాలకు సరఫరా చేస్తున్నారు. ప్రధాన ట్యాంక్‌కు నీరు సక్రమంగా రాకపోవడంతో అయిదు గ్రామాలకు ఇబ్బందిగా మారింది.

# రహదారుల నిర్మాణమెప్పుడో?



సిరిసిల్ల: జిల్లాలో పంచాయతీరాజ్ శాఖ రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా మారింది. రెండేళ్లుగా రహదారుల మరమ్మతులకు సంబంధించి పనులు సరిగా సాగకపోవడంతో రోడ్లు గుంతలమయంగా మారి వాహనదారులకు ప్రమాదకరంగా మారాయి. వీటికితోడు గత జులైలో కురిసిన వర్షాలకు జిల్లా వ్యాప్తంగా సుమారు వంద కిలోమీటర్ల మేర రహదారులు, పలుచోట్ల వంతెనలు, కల్వర్టులు శిథిలమయ్యాయి. వీటికి రూ.35 లక్షలతో తాత్కాలిక మరమ్మతులు చేశారు. శాశ్వత మరమ్మతులతోపాటు వంతెనలు, కల్వర్టుల నిర్మాణానికి అప్పటి ప్రభుత్వం ఇంజినీరింగ్‌శాఖలతో సమీక్ష నిర్వహించింది. జిల్లా నుంచి పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.29.30 కోట్లతో కొత్త రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వీటికి సెప్టెంబరు నెలలో నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు వచ్చాయి. టెండర్ల ప్రక్రియలో ఉండగానే అసెంబ్లీ ఎన్నికలు వచ్చాయి. ప్రస్తుతం ఈ పనులన్నీ రద్దు చేశారు. వేములవాడ డివిజన్‌లో వేములవాడ చెక్కపల్లి రహదారికి రూ.2.60 కోట్లు, కోనరావుపేట మండలం ఎక్లాస్‌పూర్, కోనరావుపేట మండల కేంద్రంలోని వంతెన నిర్మాణాలకు రూ.1.20 కోట్లు మంజూరయ్యాయి. దీనిలో ఎక్లాస్‌పూర్‌లో వంతెన పూర్తయినా ఇరువైపులా రహదారి అసంపూర్తిగా మిగిలింది. మండల కేంద్రంలో వంతెన నిర్మాణ దశలో ఉంది. మొత్తం నాలుగు రహదారులకు రూ.6.30 కోట్లు మంజూరు కాగా వాటిలో రూ.1.49 కోట్లతో చేపట్టిన ఇల్లంతకుంట మండలం ఆరేపల్లి, రేపాక రహదారి మాత్రమే పూర్తయింది. ఈ పనులకు సంబంధించిన బిల్లులు కూడా ఎస్టీవోలో పెండింగ్‌లో ఉన్నాయి. సీఆర్ఆర్ కొత్త రహదారుల పనుల్లో భాగంగా గంభీరావుపేట మండలం కొత్తపల్లి నుంచి రాజుపేట రహదారి 3.50 కిలోమీటర్ల మేర పూర్తిగా శిథిలమైంది. దీనికి రూ.5 కోట్ల నిధులు మంజూరయ్యాయి. వీర్నపల్లి మండలం కేలోతుతండా, ఎల్లారెడ్డిపేటలో గిద్దెచెరువు-రాజన్నపేట, ముస్తాబాద్ మండలం నామాపూర్, తంగళ్లపల్లి మండలం మండేపల్లి, ఇందిరమ్మనగర్ రహదారి నిర్మాణం, గంభీరావుపేట మండలం గోరంటాల రత్నగిరిపల్లి, ముస్తాబాద్ మండలం గూడూరు పోత్గల్‌లో వంతెనల నిర్మాణం చేపట్టాలి. బోయినపల్లి మండలం కోరెం, నల్లగొండ రహదారి, చందుర్తి మండలం ఎల్గల్ నుంచి మామిడిపల్లి మొత్తం 34.40 కిలోమీటర్ల రహదారుల నిర్మాణాలకు రూ.24 కోట్ల నిధులు మంజూరయ్యాయి.

# పరిశ్రమల కాలుష్యాన్ని నియంత్రించాలి

మహబూబ్‌నగర్:పరిశ్రమల నుంచి వెలువడే కాలుష్యాన్ని నియంత్రించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ జి.రవినాయక్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి కాలుష్య నియంత్రణ మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. కాలుష్యంతో వ్యవసాయ పొలాలు, జంతువులు వంటి వాటికి హాని కలగకుండా చూడాలన్నారు. జడ్చర్ల సమీపంలోని పోలేపల్లి సెజ్‌లో ఉన్న పరిశ్రమలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి, ప్రతినెలా 12న నివేదిక ఇవ్వాలన్నారు. పరిశ్రమలకు అవసరమైన తాగునీటిని మిషన్ భగీరథ ద్వారా సరఫరా చేసేందుకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని సూచించారు. పరిశ్రమల నుంచి వెలువడే వ్యర్థ నీటిని చెరువులు, ఇతర ప్రాంతాల్లోకి వెళ్లకుండా ఏ రోజుకారోజు ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు తరలించాలని ఆదేశించారు. వృథా నీరు వెళ్లేందుకు ప్రత్యేక కెనాల్ నిర్మించాలని తెలిపారు. భూగర్భజలాలు కలుషితం కాకుండా కాలుష్య నియంత్రణ మండలి సరైన ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. పంటలు దెబ్బతినకుండా తీసుకోవాల్సిన



జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయాధికారులకు సూచించారు. జిల్లా పరిశ్రమల మేనేజర్ బాబూరావు, కాలుష్య నియంత్రణ మండలి సహాయ పర్యావరణ శాస్త్రవేత్త విద్యులత, డీఎంహెచ్ఓ కృష్ణ, మత్స్య శాఖ ఏడీ రాధారోహిణి, వ్యవసాయాధికారి వెంకటేశ్, గ్రౌండ్ వాటర్ డీడీ రాజేందర్ ఉన్నారు.

## 5 ట్రిలియన్ డాలర్ల

# ఎకానమీగా ఆవిర్భావం ఖాయం



న్యూఢిల్లీ: మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు, అదనపు సంస్కరణలు, మెరుగైన సాంకేతికతను అవలంభించడం వంటి చర్యలకు కేంద్రం సంపూర్ణ మద్దతును అందిస్తుందని భారత్ కార్పొరేట్ విశ్వసిస్తోంది. ఈ దన్నుతో భారత్ 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను సాధించగలమన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తోంది. డెలాయిట్ టచ్ తోహ్మత్సు ఇండియా ఎల్ఎల్పీ నిర్వహించిన సీఎక్స్ఓ సర్వేలో వెల్లడైన కొన్ని ముఖ్యాంశాలను పరిశీలిస్తే... వచ్చే ఆర్థిక సంవత్సరంలో బలమైన ఆర్థిక వృద్ధిని భారత్ నమోదు చేస్తుందని వ్యాపార ప్రముఖులు అంచనా వేస్తున్నారు. ఏప్రిల్‌తో ప్రారంభమయ్యే 2024-25 ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతంకన్నా ఎక్కువగా వృద్ధి రేటు నమోదవుతుందని 50 శాతం మంది అభిప్రాయపడుతున్నారు. తద్వారా ఎకానమీపై పూర్తి ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధిక రేటును అంచనా వేస్తున్న పారిశ్రామిక రంగాలలో ఆటోమోటివ్ (50 శాతం), వినియోగం, రిటైల్ (66 శాతం), సాంకేతికత, మీడియా, టెలికమ్యూనికేషన్ (47 శాతం) శక్తి, సంబంధిత వనరులు (44 శాతం) ఉన్నాయి. ప్రభుత్వ కార్యక్రమాలు, పెరిగిన వాణిజ్య భాగస్వామ్యాలు, లాజిస్టిక్స్ వ్యయాల తగ్గింపు, పారిశ్రామిక ఉత్పత్తిని పెంచే విధానాలు (తయారీలో తెలివైన ఆటోమేషన్, స్థిరమైన సాంకేతిక పరిజ్ఞానాల వైపు పెట్టుబడిని పెంచడం వంటివి) వృద్ధి ఊపును మరింత పెంచుతాయి. వినియోగదారుల ప్రాధాన్యతలను మారడం, బలమైన డిమాండ్, పట్టణీకరణ వృద్ధికి దోహదపడే ఇతర అంశాలు. ఆవిష్కరణలు, పరిశోధనలకు గ్లోబల్ హబ్‌గా భారతదేశం తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడానికి సిద్ధంగా ఉంది. ఉత్పాదక రంగం, సెమీకండక్టర్ పరిశ్రమ అభివృద్ధి, పరిశోధన, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వ మద్దతు అవసరం. సెమీకండక్టర్ పరిశ్రమలో గణనీయమైన వృద్ధిని అంచనా వేస్తున్నందున పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం నుండి సమగ్రమైన, దీర్ఘకాలిక పాలసీ ఫ్రేమ్‌వర్క్‌ను పారిశ్రామిక వర్గాలు ఆశిస్తున్నాయి. స్థానిక కంపెనీలకు పరిశోధనా, అభివృద్ధి రంగాల్లో మద్దతు అవసరమని సర్వేలో పాల్గొన్న 64 శాతం మంది అభిప్రాయపడుతున్నారు. 57 శాతం మంది పరిశ్రమ వృద్ధిని ప్రోత్సహించడానికి సమర్థవంతమైన మేధో సంపత్తి హక్కుల ఫ్రేమ్‌వర్క్ ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఇటువంటి వ్యూహాత్మక చర్యలు భారతదేశానికి మరిన్ని పెట్టుబడులను ఆకర్షిస్తాయని పేర్కొన్నారు. హై-టెక్నాలజీ తయారీ రంగాలలో పోటీతత్వాన్ని పెంచుతాయని అభిప్రాయపడ్డారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ (ఏఐ) ఆధునిక వ్యాపారానికి ఆధారం అయ్యిందని, వృద్ధికి అసాధారణ అవకాశాలను అందిస్తోందని పారిశ్రామికవేత్తలు అభిప్రాయపడ్డారు. దాదాపు 99 శాతం మంది ఏఐ మరింత పురోగతిని ఆకాంక్షిస్తున్నారు. కాగా, 70 శాతం వినియోగ, రిటైల్ వ్యాపారాలు ఏఐ వినియోగాన్ని నియంత్రించడానికి ప్రభుత్వ మద్దతును కోరుతున్నారు. డేటా అంశాల్లో నైతిక విధానాలను ఖచ్చితంగా పాటించాలని నొక్కి చెబుతున్నారు. 4.0 సాంకేతికతలను (ఏఐ, ఎంఎల్, ఎన్ఎల్పీ, కంప్యూటర్ విజన్) అమలు చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యత నిస్తుందని పరిశ్రమ పెద్దలు అంచనా వేస్తున్నారు, దానితో పాటు మరిన్ని నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలలో నిరంతర ప్రయత్నాలతో పాటు, ముఖ్యంగా టైర్-2, 3 నగరాల్లో మానవ, సాంకేతిక నైపుణ్యాన్ని పెంచడం అవసరమని అభిప్రాయపడుతున్నారు. భారతదేశ వృద్ధిని ప్రోత్సహించడానికి, స్థిరమైన వ్యాపార విస్తరణకు, దేశంలోకి మరిన్ని విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికి పన్ను ఖచ్చితత్వం అవసరమని 80 శాతం మంది పారిశ్రామికవేత్తలు అభిప్రాయపడ్డారు. భౌగోళిక ఉద్రిక్తతల పట్ల ఆందోళన వ్యక్తం చేస్తూ, ఈ ప్రతికూల ప్రభావాలను తగ్గించడం లో భాగంగా, జీ 20 దేశాలు సమన్వయంతో పనిచేయాలని, సరఫరాల చైన్‌ను క్రమబద్ధీకరించాలని పారిశ్రామికవేత్తలు ఉద్ఘాటించారు.

## మార్కెట్లలో యూనియన్ బడ్జెట్ టెన్షన్..


# నష్టాల్లో ప్రారంభమైన సూచీలు..

కొత్త వారంలో వరుసగా రెండో రోజు సైతం దేశయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో తమ ప్రయాణాన్ని ముగించాయి. దీనికి తోడు యూనియన్ బడ్జెట్ ప్రకటన ఉండటంతో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ఉదయం 9.18 గంటల సమయంలో బెంచ్ మార్క్ సూచీ సెన్సెక్స్ 185 పాయింట్ల నష్టంలో ట్రేడింగ్ కొనసాగిస్తుండగా.. మరో సూచీ నిఫ్టీ 50 పాయింట్ల మేర నష్టంలో ముందుకు సాగుతోంది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంక్ సూచీ 210 పాయింట్ల నష్టంతో కొనసాగుతున్నాయి. అయితే ఈ క్రమంలో నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ మాత్రం 64 పాయింట్ల మేర లాభంతో ముందుకు సాగుతోంది. ఇదే క్రమంలో ప్రధానంగా అమెరికా మార్కెట్లు సైతం నష్టాల్లో తమ ప్రయాణాన్ని ముగించటం, రానున్న ఫెడ్ మీటింగ్, మధ్యంతర బడ్జెట్ దేశీయ పెట్టుబడిదారులను అప్రమత్తం చేశాయి. ఈ క్రమంలో టీసీఎస్, వోల్టాస్, ఎల్ టి కంపెనీల షేర్లు ప్రధానంగా ఫోకస్‌లో కొనసాగుతున్నాయి. ఎన్ఎస్ఈలో టాటా మోటార్స్, డాక్టర్ రెడ్డీస్, అదానీ పోర్ట్స్, హిందాల్కో, కోల్ ఇండియా, రిలయన్స్, ఓఎన్జీసీ, ఎన్టీపీసీ, బజాజ్ ఫిన్ సర్వ్, దివీస్ ల్యాబ్, బీపీసీఎల్, సన్ ఫార్మా, టాటా స్టీల్, సిప్లా, బజాజ్ ఫైనాన్స్, నెస్లే, ఐటీసీ, ఐషర్ మోటార్స్ సహా మరిన్ని కంపెనీల షేర్లు లాభాలతో టాప్ గెయినర్లుగా తమ ప్రయాణాన్ని



కొనసాగిస్తున్నాయి. ఇదే క్రమంలో ఎల్ టి, టైటాన్, కోటక్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎల్ టిఐఎమ్, ఎస్బీఐ లైఫ్, యాక్సిస్ బ్యాంక్, ఇన్ఫోసిస్, హెచ్సీఎల్ టెక్, హీరో మోటార్స్, విప్రో, పవర్ గ్రిడ్, ఇండస్ఇండ్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఎస్బీఐ, అపోలో హాస్పిటల్స్, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా కన్జూమర్ సహా మరిన్ని కంపెనీల షేర్లు నష్టాలతో టాప్ లూజర్లుగా మార్కెట్లో కొనసాగుతున్నాయి.

## క్యూ3వో కుమ్మేసిన అదానీ టోటల్ గ్యాస్.. కీ హైలైట్స్ ఇవే..!!




అదానీ గ్రూప్ లిస్టెడ్ కంపెనీల్లో ఒకటైన అదానీ టోటల్ గ్యాస్ తాజాగా తన డిసెంబర్ త్రైమాసిక ఫలితాలను నేడు ప్రకటించింది. హిండెన్ బర్గ్ దాడి తర్వాత కంపెనీ ఊహించని రీతిలో పుంజుకుని మంచి ఫలితాలను ప్రకటించింది. అదానీ టోటల్ గ్యాస్ లిమిటెడ్ డిసెంబర్ త్రైమాసికంలో రూ.177 కోట్ల నికర లాభాన్ని ఆర్జించింది. గత ఏడాది ఇదే కాలంలో రూ.150 కోట్ల కంటే 18 శాతం అధికం. అలాగే మూడో త్రైమాసికంలో కంపెనీ ఆదాయం 4.89 శాతం పెరిగి రూ.1,244 కోట్లుగా నమోదైంది. ఈ త్రైమాసికంలో %జుదీ×ఙూ% రూ.300 కోట్లకు చేరుకుంది. దేశంలోని అన్ని భౌగోళిక ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధిని వేగంగా ట్రాక్ చేయడం ద్వారా రూపంలో సహజ వాయువును సులభంగా యాక్సెస్ చేయడం అదానీ టోటల్ గ్యాస్ ప్రస్తుత ప్రాధాన్యత కంపెనీ ప్రతినిధి వెల్లడించారు. అదానీ టోటల్ ఎనర్జీస్ ఈ-మొబిలిటీ లిమిటెడ్ దేశంలోని 10 రాష్ట్రాల్లోని 46 నగరాల్లో 329 ఈవీ ఛార్జింగ్ పాయింట్లను ప్రారంభించింది. దీనికి తోడు అదనంగా వివిధ ప్రాంతాల్లో 1050 కంటే ఎక్కువ ఛార్జింగ్ పాయింట్లు నిర్మాణంలో ఉన్నట్లు వెల్లడైంది. రానున్న కాలంలో వీటిని దేశంలోని 20 రాష్ట్రాల్లోని 130 నగరాలకు విస్తరిస్తామని కంపెనీ చెబుతోంది. గుజరాత్ లోని అహ్మదాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నుంచి వచ్చిన మునిసిపల్ సాలిడ్ వేస్ట్ ప్రాజెక్ట్‌పై సన్నాహక పని ఇప్పటికే ప్రారంభమైంది. కంపెనీ తన తొలి ఎల్ఎన్జీ రిటైల్ అవుట్‌లెట్‌ను నిర్మించడం ద్వారా రవాణా ఇంధనంగా ఎల్ఎన్జీ విభాగంలో అవకాశాలను ప్రారంభించింది. గుజరాత్‌లోని దహేజ్‌లో జూలై 2024 నాటికి ప్రారంభించబడుతుందని భావిస్తున్నారు. పాన్ ఇండియా అంతటా వివిధ వ్యూహాత్మక ప్రదేశాలలో ఎల్ఎన్జీ స్టేషన్ నెట్‌వర్క్‌ను సెటప్ చేయడానికి ప్రణాళికను కంపెనీ సిద్ధం చేసింది.

## పెరిగిన పసిడి ధరలు!

గత 2-3 రోజులుగా స్థిరంగా కొనసాగిన బంగారం ధరలు మళ్లీ షాక్ ఇస్తున్నాయి. వరుసగా రెండోరోజు పసిడి ధరలు పెరిగాయి. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.58,150 ఉంటే.. 24 క్యారెట్ల ధర రూ.63,420గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,000గా.. 24 క్యారెట్ల ధర రూ.63,270గా నమోదైంది. చెన్నైలో 22 క్యారెట్ల పసిడి ధర రూ.58,600, 24 క్యారెట్ల ధర రూ.63,930గా ఉంది. బెంగళూరు, కోల్‌కతా, కేరళలలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.58,000 కాగా.. 24 క్యారెట్ల ధర రూ.63,270గా ఉంది. హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.58,000 ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.63,270గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,800, 24 క్యారెట్ల ధర రూ.63,050 ఉంది.

# ప్రపంచ ఎకానమీపై ఐఎంఎఫ్ కీలక ప్రకటన

ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి 2024 అవుట్‌లుక్‌ను అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఐఎంఎఫ్) అప్‌గ్రేడ్ చేసింది. ఒడిదుడుకులను ఎదుర్కొంటూ అమెరికా వృద్ధి పయనం, ద్రవ్యోల్బణం నెమ్మదించడం దీనికి ప్రధాన కారణాలుగా పేర్కొంది. తాజా అవుట్‌లుక్‌లో 2024 వృద్ధి రేటును ఇంతక్రితం 2.9 శాతం అంచనాల నుంచి 3.1 శాతానికి పెంచింది. ప్రపంచ వ్యాప్తంగా చూస్తే.. ద్రవ్యోల్బణం అవుట్‌లుక్‌ను తగ్గించింది. 2023లో 6.8 శాతం ద్రవ్యోల్బణం ఉంటే, 2024లో ఇది 5.8 శాతానికి, 2025లో 4.4 శాతానికి తగ్గుతుందని అంచనావేసింది. అగ్రదేశాల్లో ద్రవ్యోల్బణం 2024లో 2.6 శాతం ఉంటే 2024లో 2 శాతానికి తగ్గుతుందని పేర్కొంది. ఇక ప్రపంచ వాణిజ్య వృద్ధి రేటు 2024లో 3.3 శాతంగా




ఉంటే, 2025లో 3.6 శాతానికి పెరుగుతుందని తెలిపింది. చరిత్రాత్మాక వాణిజ్య వృద్ధి సగటు 4.9 శాతంగా ఉంది.

## ఉద్యోగులకు షాక్ ఇచ్చిన పేపాల్..

# ప్రపంచవ్యాప్తంగా 2,500 మందిపై వేటు


ప్రపంచవ్యాప్తంగా టెక్ రంగంలో లేఆఫ్స్ పర్వం కొనసాగుతోంది. గూగుల్ , మైక్రోసాఫ్ట్ , అమెజాన్ , ట్విట్టర్, లింక్డిన్, మెటావంటి టెక్ దిగ్గజాలు ఒకదాని తర్వాత ఒకటి సంస్థలోని ఉద్యోగులను ఇప్పటికే తొలగించాయి. పలు కంపెనీలు ఇంకా లేఆఫ్స్ కొనసాగిస్తున్నాయి. ఆయా సంస్థలు గత ఏడాది కాలంగా విడతల వారీగా ఉద్యోగులను ఇంటికి పంపుతున్నాయి. తాజాగా మరో దిగ్గజ సంస్థ లేఆఫ్స్ ప్రకటించి ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. ఫైనాన్షియల్ టెక్నాలజీ దిగ్గజం పేపాల్ ప్రపంచ వ్యాప్తంగా 9 శాతం ఉద్యోగులను తొలగించనున్న ట్లు ప్రకటించింది. కంపెనీ నిర్ణయంతో సుమారు 2,500 మంది ఉద్యోగాలు కోల్పోనున్నారు. ఈ మేరకు ఉద్యోగులకు కంపెనీ సీఈవో అలెక్స్ క్రిస్ లేఖ రాశారు. ఉద్యోగాలు కోల్పోతున్న వారికి ఈ వారాంతంలో సమాచారం అందజేస్తామని లేఖలో వెల్లడించారు. కంపెనీలో డూప్లికేషన్ తగ్గించడం, వనరులను సమర్థంగా




వినియోగించడం, ఆటోమేషన్ వినియోగంతో సంక్లిష్టతలు తొలగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అభివృద్ధికి అవకాశం ఉన్న విభాగాల్లో తమ పెట్టుబడులు కొనసాగిస్తామని ఈ సందర్భంగా క్రిస్ పేర్కొన్నారు.

## రెడ్డీస్ లాభం 1,379 కోట్లు..

# క్యూ3లో 11 శాతం పెరిగిన ప్రాఫిట్





రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఫార్మా సంస్థ డాక్టర్ రెడ్డీస్ ఆకర్షణీయమైన ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను రూ.1,379 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.1,247 కోట్లతో పోలిస్తే 11 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో కంపెనీ కన్సాలిడేటెడ్ ఆదాయం రూ.6,770 కోట్ల నుంచి రూ.7,215 కోట్లకు చేరుకున్నట్లు వెల్లడించింది. ఉత్తర అమెరికా, యూరప్ మార్కెట్లు ఆశాజనకంగా ఉండటం కంపెనీకి కలిసొచ్చింది. ముఖ్యంగా ఇక్కడి మార్కెట్లోకి కొత్త ఔషధాలను విడుదల చేయడంతోపాటు గత మందులకు డిమాండ్ అధికంగా ఉండటం కూడా ఆదాయం పెరగడానికి దోహదం చేసినట్లు వెల్లడించింది. ఉత్తర అమెరికాలో కంపెనీ విక్రయాలు ఏడాది ప్రాతిపదికన 9 శాతం ఎగబాకి రూ.3,349 కోట్లకు చేరుకున్నాయి. యూరప్ నుంచి రావాల్సిన ఆదాయం 15 శాతం భారత్‌లో కంపెనీ ఔషధాలను విక్రయించడంతో రూ.1,180 కోట్ల ఆదాయం సమకూరింది. గతేడాది ఇదే త్రైమాసికం కంటే ఇది 5 శాతం అధికం. అలాగే అభివృద్ధి చెందుతున్న మార్కెట్ల నుంచి రూ.1,283 కోట్లు లభించాయి. అంతర్జాతీయంగా జనరిక్ ఔషధాలు విక్రయించడంతో రూ.6,309 కోట్ల నిధులు సమకూరాయి. ఏప్రిల్-డిసెంబర్ మధ్యకాలంలో రూ.20,833 కోట్ల ఆదాయంపై రూ.4,261 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఔరిజెన్ ఆంకాలజీలో రూ.650 కోట్ల పెట్టుబడి ప్రతిపాదనకు బోర్డు అనుమతినిచ్చింది. కంపెనీ షేరు ధర రూ.5,845.75 వద్ద ముగిసింది.

## 2జీ, 3 జీ సేవలను పూర్తిగా నిలిపివేయండి..


# ట్రాయ్‌కు జియో, వొడాఫోన్ ఐడియా ప్రతిపాదనలు

దేశంలో ఒకవైపు ఇంటర్నెట్ సేవలు శరవేగంగా విస్తరిస్తున్నాయి. 4జీ, 5జీ అంటూ టెలికం సంస్థలు తమ నెట్‌వర్క్‌ను అప్‌గ్రేడ్ చేసుకుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నాయి. అయినప్పటికీ 2జీ, 3జీ సర్వీసులు వాడేవాళ్లు దేశంలో చాలానే ఉన్నారు. గ్రామాలు, ద్వితీయ శ్రేణి పట్టణాల్లో పెద్దవాళ్లు ఇంకా ఫీచర్ ఫోన్లనే వాడుతున్నారు. అందులో 2జీ సేవలనే వినియోగించుకుంటున్నారు. అయితే అలాంటి వాళ్లకు షాక్ ఇచ్చేందుకు జియో, వొడాఫోన్ ఐడియా సిద్ధమయ్యాయి. 5జీ నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చిన తర్వాత కూడా ఇంకా 2జీ, 3జీ సేవలు అందించడం అవసరం లేదని.. వాటిని పూర్తిగా నిలిపివేయాలని తాజాగా టెలికం నియంత్రణ సంస్థ ( ట్రాయ్)కు ప్రతిపాదించాయి. దీనికి సంబంధించి కేంద్రమే విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని సూచించాయి. 2జీ/3జీ సేవలను పూర్తిగా నిలిపివేసేలా కేంద్ర ప్రభుత్వమే విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని ట్రాయ్‌కు జియో కోరింది. ఆ రెండు స్పెక్ట్రమ్‌లను మూసివేసినప్పుడే ప్రజలంతా 4జీ, 5జీలోకి మారతారని అభిప్రాయపడింది. దీనివల్ల అనవసరపు నెట్‌వర్క్ వినియోగ భారం తగ్గుతుందని వివరించింది. అంతేకాకుండా 5జీ ఎకో సిస్టమ్ వృద్ధిలో వేగవంతమవుతుందని తెలిపింది. వివిధ రంగాల్లో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్‌లో 5జీ ఎకోసిస్టమ్ కీలక పాత్ర పోషిస్తుందని జియో అభిప్రాయపడింది. అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ ద్వారా యువతలో నైపుణ్యాలు పెంచుకోవడంతో పాటు తమ కలలను సాకారం చేసుకునేందుకు అవకాశాలను ఇస్తాయని పేర్కొంది. ఇప్పటికీ పాతకాలపు 2జీ నెట్‌వర్క్‌ను ఉపయోగించే వారి సంఖ్య గణనీయంగా ఉందని వొడాఫోన్ ఇండియా పేర్కొంది. 4జీ, 5




జీ సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ చాలామంది ఆ సేవలను వినియోగించుకోలేకపోతున్నారని తెలిపింది. అధునాతన కలిగిన స్మార్ట్‌ఫోన్ వినియోగించే సామర్థ్యం లేకపోవడం అలాగే వాటికి కొనే స్తోమత లేకపోవడంతో చాలామంది పాతకాలపు టెక్నాలజీనే వాడుతున్నారని తెలిపింది. ఇది పౌరుల మధ్య డిజిటల్ విభజనను తీసుకొస్తుందని అభిప్రాయపడింది. గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు, వృద్ధులు ఇప్పటికీ ఫీచర్ ఫోన్లనే వినియోగిస్తుండటంతో వారంతా 4జీ, 5జీకి మారాలంటే తమ ఫోన్లను మార్చాల్సి ఉంటుంది. కొత్త హ్యాండ్‌సెట్ కొనడం కోసం కనీసం 5 నంచి 10 వేల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అది కాకుండా స్మార్ట్‌ఫోన్ ఆపరేటింగ్ రాని వృద్ధులు కూడా చాలామందే ఉన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 2జీ, 3జీ సర్వీసులను పూర్తిగా నిలిపివేయడం సాధ్యమయ్యే పనేనా? అని ఒక వాదన కూడా వినిపిస్తుంది.


# రిమోట్ వర్కింగ్‌పై మేనేజర్లకు ఐబీఎం వార్నింగ్



ఇప్పటికీ రిమోట్ వర్కింగ్‌లో ఉన్న మేనేజర్లకు ఐబీఎం గట్టి వార్నింగ్ ఇచ్చింది. కంపెనీ సమీపంలో నివసించాలని లేదా సంస్థ నుంచి వైదొలగాలని అల్టిమేటం జారీ చేసింది. వారానికి కనీసం మూడు రోజులు కార్యాలయంలో లేదా క్లైంట్ లొకేషన్‌లో తక్షణమే రిపోర్ట్ చేయాలని అమెరికా కేంద్రంగా కంపెనీలో పనిచేసే మేనేజర్లందరినీ ఐబీఎం హెచ్చరించింది. వైద్యపరమైన కారణాలతో రిమోట్ వర్క్ మినహాయింపు పొందుతున్న వారు ఆగస్ట్ నాటికి ఐబీఎం కార్యాలయాల సమీపానికి రీలొకేట్ కావాలని కోరింది. ఐబీఎం కార్యాలయాలకు దగ్గరగా చేరుకోని వారు, రిమోట్ అప్రూవ్ కలిగిన ఉద్యోగాల్లో లేని వారు ఐబీఎం నుంచి నిష్క్రమించవచ్చని కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జాన్ గ్రాంగర్ పేర్కొన్నారు. ముఖాముఖి సంప్రదింపులు, వెసులుబాటు మధ్య సమతూకం పాటించే పని వాతావరణం కల్పించే దిశగా ఐబీఎం దృష్టి సారిస్తుందని కంపెనీ ప్రతినిధి చెప్పారు. ఎగ్జిక్యూటివ్‌లు, మేనేజర్లు వారానికి కనీసం మూడు రోజులు కార్యాలయాల్లో పనిచేయాలని తాము కోరుకుంటున్నామని చెప్పారు. ఇక ఐబీఎం సీఈవో అర్వింద్ కృష్ణ కార్యాలయంలో పనిచేయడం అవసరాన్ని గతంలో పలుమార్లు నొక్కిచెప్పారు. ఆన్‌సైట్‌లో పనిచేయని వారికి పదోన్నతులు దక్కడం అరుదని బ్లూమ్‌బర్గ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన స్పష్టం చేశారు.

# ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఎకానమీగా భారత్..?

భారతదేశం వాస్తవ జీడీపీ వృద్ధి 2024-25లో 7 శాతంకు చేరుతుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ అంచనా వేస్తుంది. మధ్యంతర కేంద్ర బడ్జెట్‌కు ముందు ప్రకటించిన నివేదికలో ఇందుకు సంబంధించి కీలక అంశాలను పేర్కొంది. 2030 నాటికి ఇండియా 7 శాతం వృద్ధిని అధిగమించగలదని, ఆర్థిక వ్యవస్థ 5 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని పేర్కొంది. రానున్న మూడేళ్లలో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతున్నట్లు పేర్కొంది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా ప్రపంచం కేవలం 2 శాతం వృద్ధి సాధించబోతుందని, కానీ భారత్ రానున్న రోజుల్లో 7 శాతం వృద్ధి సాధించబోతున్నట్లు ప్రధాన ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ తెలిపారు. దీన్ని ఎకనామక్‌సర్వేగా భావించకూడదని నాగేశ్వరన్ స్పష్టం చేశారు. ఆర్థికనివేదిక ప్రకారం భారతదేశ వృద్ధిని రెండు దశలుగా విభజించారు. 1950 నుంచి 2014 వరకు ఒకదశ. 2014-2024 వరకు రెండో దశగా పరిగణించారు. 2012-13, 2013-14 మధ్య కాలంలో ఆర్థిక వ్యవస్థ బలహీనపడినట్లు నివేదిక చెప్పింది. దాంతో జీడీపీ 5 శాతం కంటే తక్కువ వృద్ధి నమోదు




చేసినట్లు తెలిసింది. ఆహార ద్రవ్యోల్బణం ఎక్కువగా ఉండడం, ప్రాజెక్టులపై నిర్ణయాలు తీసుకోవడంలో ఇబ్బందులు.. వంటి అంశాలు గతంలో వృద్ధి క్షీణించేందుకు కారణాలుగా మారినట్లు నివేదికలో వెల్లడించారు. మినీ ఎకనామిక్ సర్వేగా పరిగణించిన ఈ నివేదిక అన్ని సానుకూల పరిణామాలు, సవాళ్లను పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిసింది.

## అతడితో డ్యాన్స్ చేయడానికి భయపడ్డా: కృతి సనన్



3 సినీ నేపథ్యం లేకపోయినా కృతి సనన్ ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. వరుస సినిమాలతో ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు. తాజాగా షాహిద్ కపూర్ సరసన 'తేరీ బాతోమే ఐసా ఉల్జా జియా'లో నటించారు. ఈ చిత్రం ఫిబ్రవరి 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కృతి కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "ఏ హీరోతోనైనా మొదటిసారి డ్యాన్స్ చేయాలంటే భయపడతాను. షాహిద్ కపూర్ అద్భుతంగా డ్యాన్స్ చేస్తారు. ఇండస్ట్రీలో నాకు డ్యాన్సర్‌లలో అతడు ఒకరు. అతడి వేగానికి మ్యాచ్ అయ్యేలా డ్యాన్స్ వేయాలంటే భయమేసింది. కానీ జాగ్రత్తగా చేసేశా.

## గ్లామర్ డోస్ పెంచిన రాశీఖన్నా!

# అవకాశాల కోసమేనా.?

దాదాపు దశాబ్ద కాలంగా వెండితెర మీద కొనసాగుతున్నా.. స్టార్ హీరోయిన్‌గా ప్రూవ్ చేసుకోలేకపోతున్నారు గ్లామర్ క్వీన్ రాశీఖన్నా. అందుకే... ట్రెండ్ మార్చి డిజిటల్ ఆడియన్స్‌కు చేరువయ్యేందుకు కష్టపడుతున్నారు. పెద్దగా అప్‌డేట్స్ లేకపోవటంతో మీడియా అటెన్షన్‌ను గ్రాబ్ చేసేందుకు గ్లామర్ షోతో రచ్చ చేస్తున్నారు. సిల్వర్ స్క్రీన్ మీద బిజీగా లేకపోయినా సోషల్ మీడియాలో మాత్రం టెంపరేయర్ రెయిజ్ చేస్తున్నారు టాలీవుడ్ బ్యూటీ రాశీఖన్నా.దాదాపు దశాబ్ద కాలంగా వెండితెర మీద కొనసాగుతున్నా.. స్టార్ హీరోయిన్‌గా ప్రూవ్ చేసుకోలేకపోతున్నారు గ్లామర్ క్వీన్ రాశీఖన్నా. అందుకే... ట్రెండ్ మార్చి డిజిటల్ ఆడియన్స్‌కు చేరువయ్యేందుకు కష్టపడుతున్నారు. పెద్దగా అప్‌డేట్స్ లేకపోవటంతో మీడియా అటెన్షన్‌ను గ్రాబ్ చేసేందుకు గ్లామర్ షోతో రచ్చ చేస్తున్నారు. సిల్వర్ స్క్రీన్ మీద బిజీగా లేకపోయినా సోషల్ మీడియాలో మాత్రం టెంపరేయర్ రెయిజ్ చేస్తున్నారు టాలీవుడ్ బ్యూటీ రాశీఖన్నా. వరుస ఫోటో షూట్‌లతో హల్ చేస్తున్న రాశీ, ఇప్పుడు హాట్‌నెస్ ఓవర్ లోడెడ్ అన్న రేంజ్‌లో రెచ్చిపోతున్నారు. మూవీ అప్‌డేట్స్‌తో న్యూస్‌లో కనిపించకపోయినా... గ్లామర్ అప్‌డేట్స్‌తో మాత్రం గట్టిగానే సందడి చేస్తున్నారు. నటిగా రొటీన్ మోడ్రన్ గర్ల క్యారెక్టర్స్ మాత్రమే వస్తుండటంతో సోషల్ మీడియాలో వేరియేషన్స్ చూపిస్తున్నారు రాశీ. తాజాగా ఈ బ్యూటీ వీడియో ఒకటి సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. అల్ట్రా మోడ్రన్‌గా టూ హాట్ అనిపించే రేంజ్‌లో కెమెరాల ముందుకు వచ్చారు రాశీ. అయితే ఈ



రేంజ్‌లో కష్టపడుతున్నా అనుకున్న రేంజ్‌లో ఆఫర్స్ అయితే రావటం లేదు. ప్రస్తుతం తెలుగులో ఒకే ఒక్క చేస్తున్నారు ఈ బ్యూటీ. హిందీలో రెండు, తమిళ్‌లో రెండు ప్రాజెక్ట్స్ రిలీజ్‌కు రెడీ అవుతున్నాయి.

## అలాంటి వ్యక్తినే పెళ్లి చేసుకుంటా: త్రిప్తి డిమ్రి



'యానిమల్' తర్వాత చిత్ర పరిశ్రమలో ఎక్కువగా వినిపిస్తున్న పేరు త్రిప్తి డిమ్రి ఆ సినిమాలో తన నటనతో యువ హృదయాలను కొల్లగొట్టిన ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో పెళ్లి గురించి మాట్లాడారు. తనకు కాబోయే భర్త ఎలా ఉండాలో చెప్పారు. కొన్ని రోజులుగా త్రిప్తి పెళ్లిపై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో వీటిపై ఆమె క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం తన ఆలోచనలన్నీ కెరీర్ పైనే ఉన్నాయని, ఇప్పుడే పెళ్లి చేసుకునే ఉద్దేశం లేదన్నారు. తనకు కాబోయే వాడికి ఆస్తి ఉన్నా.. లేకపోయినా మంచి మనసు ఉండాలని చెప్పారు. అలాంటి వ్యక్తినే పెళ్లి చేసుకుంటానన్నారు. ఇక 'యానిమల్'లో 'జోయ' పాత్రలో ఆకట్టుకున్న ఈ ముద్దుగుమ్మ ఆ సినిమాతో లక్షల మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. గతంలో త్రిప్తికి 6 లక్షల మంది ఫాలోవర్స్ ఉండగా, ఇప్పుడు ఆ సంఖ్య 48 లక్షలకు చేరింది. ఐఎండీబీ (ఇండియన్ మూవీ డేటాబేస్) ఇటీవల విడుదల చేసిన మోస్ట్ పాపులర్ హీరోయిన్ల జాబితాలోనూ ఆమె మొదటి స్థానంలో నిలిచారు. మరోవైపు ఆమెకు బాలీవుడ్, టాలీవుడ్‌లలో వరుస అవకాశాలు వస్తున్నాయనే వార్తలు కూడా వైరలవుతున్నాయి. కార్తీక్ ఆర్యన్ హీరోగా అనురాగ్ బసు తెరకెక్కిస్తోన్న 'ఆషికీ 3'లో అవకాశం వచ్చిందంటూ ప్రచారం జరుగుతోంది. విజయ్ దేవరకొండ– గౌతమ్ తిన్ననూరిల స్పై థ్రిల్లర్‌లోను ఆమె నటించనున్నట్లు తెలుస్తోంది. రవితేజ హీరోగా అనిల్ రావిపూడి తెరకెక్కించనున్న చిత్రంలోనూ త్రిప్తిని ఎంపిక చేసినట్లు టాక్ వినిపిస్తోంది. వీటిపై ఇంకా అధికారిక ప్రకటనలు రావాల్సి ఉంది.

## తమిళ హీరోలపై వందల కోట్ల బిజినెస్.. మన హీరోల మాటేంటి.?

తెలుగు హీరోలు ఖాళీగా లేరా లేదంటే దర్శకులు చెప్పిన కథలు మన హీరోలకు నచ్చడం లేదా..? ఉన్నట్లుండి ఈ డౌట్ ఇప్పుడెందుకు అనుకుంటున్నారా..? మరెందుకు రాదు చెప్పండి.. ఒకప్పుడు తమిళ హీరోలతో చేయడానికే ఒకటికి పదిసార్లు ఆలోచించే మన నిర్మాతలు.. ఇప్పుడు వాళ్లకే వందల కోట్లు ఇస్తున్నారు. అసలెందుకు ఈ పరిస్థితి వచ్చిందంటారు..?తెలుగు హీరోలు ఖాళీగా లేరా లేదంటే దర్శకులు చెప్పిన కథలు మన హీరోలకు నచ్చడం లేదా..? ఉన్నట్లుండి ఈ డౌట్ ఇప్పుడెందుకు అనుకుంటున్నారా..? మరెందుకు రాదు చెప్పండి.. ఒకప్పుడు తమిళ హీరోలతో చేయడానికే ఒకటికి పదిసార్లు ఆలోచించే మన నిర్మాతలు.. ఇప్పుడు వాళ్లకే వందల కోట్లు ఇస్తున్నారు. అసలెందుకు ఈ పరిస్థితి వచ్చిందంటారు..?తెలుగులో విజయ్ లు విడుదల చేయడానికి కూడా నిర్మాతలు ఆలోచించారు..




# చిరంజీవి - హరీశ్ శంకర్‌ల కాంబోలో సినిమా!



పద్మవిభూషణ్ పురస్కారం అగ్ర కథానాయకుడు చిరంజీవికి ఈ ఏడాది కొత్త ఉత్సాహాన్నిచ్చింది. ఇప్పుడు అదే జోష్‌తో ఆయన వరుస సినిమాలు చేసేందుకు సన్నద్ధమవుతున్నారు. ఇప్పటికే తన 156వ సినిమా 'విశ్వంభర' పనుల్లో బిజీగా ఉన్న చిరు, ఇప్పుడు ఓ కొత్త ప్రాజెక్ట్ చేయనున్నారన్న వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇండస్ట్రీకి 'గబ్బర్ సింగ్' వంటి సూపర్ హిట్‌ను అందించిన హరీశ్ శంకర్ దర్శకత్వంతో ఆయన ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ దీన్ని నిర్మించనుందని.. దీనికి సహ నిర్మాతగా సుస్మిత వ్యవహరించనున్నారని టాక్. బీవీఎస్ రవి దీనికి కథను అందించనున్నట్లు సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు చిరంజీవి కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. దీంతో ఎక్స్‌లో వీళ్లిద్దరి హ్యాష్‌ట్యాగ్‌లే ట్రెండ్ అవుతున్నాయి. చిరంజీవి అంటే తనకెంతో ఇష్టమని హరీశ్ ఎన్నో సందర్భాల్లో పేర్కొన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం చిరంజీవి 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో 'విశ్వంభర'లో నటిస్తున్నారు. ఇటీవల విడుదల చేసిన దీని ప్రచార చిత్రానికి మంచి స్పందన వచ్చింది. చిరు కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతోన్న ఈ చిత్రం వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకురానుంది. మరోవైపు హరీశ్ శంకర్ కూడా 'ఉస్తాద్ భగత్ సింగ్' పనుల్లో ఉన్నారు. పవన్ కల్యాణ్ హీరోగా రానున్న ఈ చిత్రంలో శ్రీలీల కథానాయిక. ఈ చిత్రంతో పాటు రవితేజతో 'మిస్టర్ బచ్చన్' రూపొందిస్తున్నారు. దీని చిత్రీకరణ ప్రస్తుతం కరైకుడిలో జరుగుతోంది. రవితేజపై కీలక సన్నివేశాలు తెరకెక్కిస్తున్నారు. ఈ రెండింటి తర్వాత చిరుతో ప్రాజెక్ట్ పట్టాలెక్కే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## మస్క్ కీలక నిర్ణయం.. టెస్లా ప్రధాన కార్యాలయం తరలింపు




న్యూయార్క్: టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ కీలక నిర్ణయం తీసుకున్నారు. సంస్థ ప్రధాన కార్యాలయాన్ని డెలావర్ నుంచి టెక్సాస్‌కు తరలిస్తున్నట్లు ప్రకటించారు. టెస్లా బోర్డు డైరెక్టర్లు నిర్ణయించిన 55 బిలియన్ డాలర్ల (దాదాపు రూ. 4.5 లక్షల కోట్లు) భారీ వేతన ప్యాకేజీ అందుకునేందుకు ఎలాన్ మస్క్ అనర్హుడంటూ డెలావర్ కోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. దీంతో ఆయన ఒక రోజు వ్యవధిలోనే తరలింపు నిర్ణయం తీసుకోవడం గమనార్హం. తీర్పు వచ్చిన వెంటనే మస్క్ 'ఎక్స్' (ట్విటర్) వేదికగా స్పందించారు. ఈ రాష్ట్రంలో ఎవరూ తమ సంస్థలను రిజిస్టర్ చేసుకోవద్దని పిలుపునిచ్చారు. టెస్లా ప్రధాన కార్యాలయాన్ని టెక్సాస్‌కు మార్చాలా?

అని పోల్ కూడా పెట్టారు. పన్ను తక్కువగా ఉంటుందన్న కారణంతో అమెజాన్ లాంటి పెద్ద సంస్థలు ఇక్కడే తమ సంస్థలను రిజిస్టర్ చేసుకున్నాయి. మరోవైపు ఎలాన్ మస్క్ అన్ని రకాల ప్రయోజనాలు కలిపి 2018లో 55 బిలియన్ డాలర్ల వార్షిక వేతనం

అందుకున్నారు. మస్క్‌కు అధిక వేతనం చెల్లించారంటూ, టెస్లా వాటాదార్లలో ఒకరైన రిచర్డ్ టోర్నెట్టా అప్పట్లోనే డెలావర్ కోర్టును ఆశ్రయించారు. ఇంత వేతనం ఇవ్వడం కార్పొరేట్ ఆస్తులను వృథా చేయడమే అవుతుందని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై విచారణ చేపట్టిన న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

## మీరు ఎక్కడున్న ఇట్టే చెప్పేసే

# యాప్స్ ఇవి.. పూర్తి భద్రత, భరోసా..



ఫాస్ట్ ఫేసింగ్ ప్రపంచంలో మనం ఉన్నాం. ఎవరి బిజీ లైఫ్ వారిది. ఉద్యోగాలు, ప్రయాణాలు, కుటుంబ కష్టాలు, ఒత్తిళ్ల మధ్య మనిషి ఓ యంత్రంలా మారిపోయాడు. ఈ క్రమంలో స్నేహితులు, కుటుంబ సభ్యులతో గడపడం కష్టమవుతోంది. అయితే రెండేళ్ల క్రితం కరోనా మహమ్మారి సృష్టించిన విలయం తర్వాత మనిషి ఆలోచనా దృక్పథంలో మార్పులు వచ్చాయి. కుటుంబ వ్యవస్థకు ప్రాధాన్యం పెరుగుతోంది. స్నేహితులు, కుటుంబ సభ్యులతో కొంత సమయం గడపడం ముఖ్యమైన అంశంగా పరిగణించే వారు అధికమయ్యారు. ఈ క్రమంలో వారి భద్రతకు ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు.

అయితే ఎవరి పనుల్లో వారు తిరుగుతుంటారు.. ప్రయాణాలు చేస్తుంటారు. అలాంటి సమయంలో వారి భద్రతకు భరోసా, వారు ఎక్కడున్నారో, ఎలాంటి ప్రదేశంలో ఉన్నారో తెలుసుకోవడం కూడా ముఖ్యమే. అందుకే ఇటీవల కాలంలో కుటుంబ సభ్యుల ఆచూకీని ట్రాక్ చేయడం కోసం లొకేషన్ ట్రాకింగ్ యాప్స్ ఎక్కువగా వినియోగిస్తున్నారు. ఈ యాప్స్ మీ ప్రియమైన వారు ఎక్కడున్నారో కచ్చితంగా రియల్ టైం అప్ డేట్లను అందిస్తాయి. మీలో ఆందోళనను తగ్గిస్తాయి. మెరుగైన సమన్వయాన్ని అందిస్తాయి.

అయితే ఆన్ లైన్లో చాలా లొకేషన్ ట్రాకింగ్ యాప్స్ ఉన్నప్పటికీ వాటిల్లో ది బెస్ట్ ఎంపికచేసుకోవడం ముఖ్యం. అందుకే బెస్ట్ లొకేషన్ ట్రాకింగ్ యాప్స్ ను మీకు పరిచయం చేస్తున్నాం. ఈ ఆండ్రాయిడ్ యాప్ కేవలం మార్గాలను ట్రాక్ చేయడానికే కాకుండా మీ ఆచూకీని స్నేహితులు, కుటుంబ సభ్యులతో పంచుకోవడానికి కూడా ఉపయోగపడుతుంది. ఇది కాంప్లిమెంటరీ జీపీఎస్ ట్రాకింగ్ సేవలను అందిస్తుంది, వినియోగదారులు రియల్–టైం ప్లేస మోనిటరింగ్ చేసేందుకు వీలు కల్పిస్తుంది. అదనంగా, ఇది వారి గమ్యస్థానానికి చేరుకునే అంచనా సమయం గురించి వినియోగదారులను హెచ్చరిస్తుంది. ఈ జీపీఎస్ ట్రాకింగ్ అప్లికేషన్ ఆండ్రాయిడ్ పరికరాల కోసం బెస్ట్ చాయిస్. లొకేషన్ మానిటరింగ్‌తో పాటు, మీ ప్రస్తుత కదలికల గురించి స్నేహితులు, కుటుంబ సభ్యులకు నిజ సమయంలో తెలియజేస్తుంది. వ్యక్తిగతీకరించిన టెక్స్ట్ హెచ్చరికల వంటి కార్యాచరణలను అందిస్తుంది. మీ ఆచూకీని నిరంతరం అప్‌డేట్ చేయడానికి వీలు కల్పిస్తుంది. మెటా యాజమాన్యంలోని ఈ యాప్ అంతర్నిర్మిత లొకేషన్ షేరింగ్ ఫంక్షనాలిటీని కలిగి ఉంటుంది. వినియోగదారులు తాము ఎక్కడ ఉన్నది తమ కాంటాక్ట్స్, గ్రూప్స్ తో పంచుకోవచ్చు. ఒక గంట నుంచి 8 గంటల వరకు మీ లొకేషన్ నిరంతరం చూపిస్తుంది. ఈ ఫీచర్ అత్యంత సమర్థవంతమైన పద్ధతుల్లో ఒకటి. అయితే, లొకేషన్ అప్‌డేట్‌లు జరగాలంటే స్థిరమైన ఇంటర్నెట్ కనెక్టివిటీ కావాల్సి ఉంటుంది. కుటుంబ భద్రత, లొకేషన్ షేరింగ్ కోసం నమ్మదగిన యాప్ ఆది. ఈ అప్లికేషన్ రియల్–టైమ్ లొకేషన్ షేరింగ్, క్రాష్ డిటెక్షన్, ఎస్ఓఎస్ అలర్ట్‌లు, రోడ్‌సైడ్ అసిస్టెన్స్, ఐడెంటిటీ థెఫ్ట్ ప్రొటెక్షన్ వంటి అనేక ఇతర ఫీచర్‌లను అందించడం ద్వారా భద్రతా చర్యలను క్రమబద్ధీకరిస్తుంది. ఇది మీ కుటుంబ సభ్యులతో మంచి కమ్యూనికేషన్‌ను కొనసాగించడానికి, మీరు ఇంట్లో ఉన్నా, రోడ్డుపైన లేదా ప్రయాణంలోఉన్నా ముఖ్యమైన వస్తువులను సులభంగా ట్రాక్ చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. ఈ అప్లికేషన్ వినియోగదారులు తమ ప్రస్తుత లొకేషన్‌ను రియల్ టైమ్‌లో కుటుంబం, స్నేహితులతో సులభంగా షేర్ చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది. కచ్చితమైన ట్రాకింగ్ కోసం జీపీఎస్ ఫంక్షనాలిటీని పెంచడం, ఇది లొకేషన్ మానిటరింగ్ కోసం ఇతరులతో షేర్ చేయగల లింక్‌ని రూపొందిస్తుంది. అంతేకాకుండా, ఇది లొకేషన్ షేరింగ్‌కు అంకితమైన ప్రైవేట్ గ్రూప్‌లను స్థాపించడానికి వినియోగదారులను అనుమతిస్తుంది, ప్రత్యేకంగా కుటుంబ వినియోగం కోసం దీనిని రూపొందించింది.

## హలీం గింజల గురించి తెలుసా?

# ఇవి తింటే చర్మం, జుట్టు మెరిసిపోతాయి..



హలీం గింజలు అనగానే చాలా మందికి హలీమ్ గుర్తొచ్చే ఉంటుంది. కానీ ఈ గింజలు వేరు. వీటికి వంటకాలకు ఎలాంటి సంబంధం ఉండదు. వీటిని ఆలివ్ సీడ్స్ అని కూడా పిలుస్తారు. హలీం గింజల్లో ఎన్నో పోషక విలువలు, శక్తి వంతమైన ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. అవిసె గింజలు, నువ్వులు, బాదం ఇలా ఇతర నట్స్‌లాగే ఇవి కూడా అంతే. అనేక ఔషధాల్లో కూడా వీటిని ఉపయోగిస్తారు. హలీం గింజలు తింటే శరీరంలో రోగ నిరోధక శక్తి అనేది పెరుగుతుంది. హిమోగ్లోబిన్ స్థాయిలు కూడా మెరుగు పరుస్తాయి. శ్వాస కోశ సమస్యల్ని దూరం చేసుకోవచ్చు. అలసట, జీర్ణ సంబంధిత సమస్యల్ని కూడా అదుపులోకి తీసుకు రావచ్చు. ఆయుర్వేదంలో అయితే హలీం గింజల్ని.. జుట్టు రాలడాన్ని నివారించే మందుల్లో ఉపయోగిస్తున్నారు. వీటిల్లో ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా అధికంగా ఉంటాయి. గుండె ఆరోగ్యంగా ఉండేందుకు, మెదడు పనితీరు సక్రమంగా ఉండేందుకు ఓమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అవసరం. రక్త హీనత సమస్య ఉన్నవారు వీటిని తింటే.. ఈ సమస్య కంట్రోల్ అవుతుంది. ఇందులో ఐరన్ కూడా లభిస్తుంది. అంతే కాకుండా హలీం గింజల్లో లైసెన్ అని ఉంటుంది. ఇది కణజాలాలు ఆరోగ్యంగా ఉండేందుకు, కణజాలాలను మరమ్మత్తు చేస్తుంది. ముఖ్యంగా ఇందులో విటమిన్లు ఎ, ఇలు ఉంటాయి. ఈ హలీం గింజల్ని తింటే చర్మం కాంతి వంతంగా మెరిసి పోయేలా చేస్తాయి. ఇవి శరీరంలోని ఆక్సీకరణ ఒత్తిడని తగ్గిస్తాయి. కాబట్టి జుట్టు, చర్మం అందంగా ఉంటాయి.



Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**